యోగా సాధన చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం

న్యాయమూర్తి సబ్బవరపు వాణి

విశాలాంధ్ర- శృంగవరపుకోట : ప్రతిరోజూ యోగా సాధన చేయడం వల్ల శారీరక, మానసిక ఉల్లాసం ఏర్పడి తద్వారా సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని ఎస్.కోట జూనియర్ సివిల్ జడ్జి సబ్బవరపు వాణి అన్నారు. బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణంలో జూనియర్ సివిల్ జడ్జి ఎస్.వాణి సారధ్యంలో న్యాయవాదులు, కోర్టు ఉద్యోగులు యోగాసనాలను సాధన చేశారు. కొన్ని యోగాసనాలను న్యాయమూర్తి, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది వేయడం జరిగింది. యోగాసనాలను న్యాయస్థాన ఉద్యోగి కె.శ్రీకర్ పర్యవేక్షణలో సాధన చేశారు.

సీతం కళాశాలలో యోగా దినోత్సవం

విజయనగరం టౌన్ : స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం సీతం కళాశాల ఎన్.సి.సి విభాగం, సత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల ఎన్.సి.సి విభాగం ఆధ్వర్యంలో సంయుక్తంగా సీతం కళాశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ యోగా మరియు వేదాంత గురువు సత్యనారాయణ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఆయన సూర్య నమస్కారాలు, ప్రణాయామం మరియు వివిధ యోగాసనాలను అందరికీ విపులంగా వివరించారు. యోగా మన శరీరాన్ని చురుగ్గా, మనస్సును ప్రశాంతంగా, ఏకాగ్రతతో ఉంచుతుం దని దాని వలన మనం పని చేసే ఏ రంగంలోనైనా మన నైపుణ్య స్థాయిలను మెరుగుపరుస్తుందన్నారు. ఈ సందర్భంగా 2(ఎ) ఎన్. సి.సి. బెటాలి యన్ సుబేదార్ మేజర్ బోడెలె ధర్మశీల మాట్లాడుతూ మన ఆరోగ్యం, శ్రేయస్సుకై ప్రతిరోజు ఆహారం తీసుకుంటూనే యోగా చేయాలన్నారు. సత్య విద్యా సంస్థల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణరావు మాట్లాడుతూ, అందరూ ఐక్యంగా ఉండాలని సానుకూ లంగా ఆలోచించాలని మొత్తం విశ్వం ఒకే కుటుంబంగా పని చేయాలని కోరారు. కార్యక్రమంలో సీతం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి.రామమూర్తి, సుబేదార్ మేజర్ బోడెలె ధర్మశీల, సుబేదార్ జె.చంద్రరావు, ఎన్.సి.సి అధికారులు కెప్టెన్ ఎం. సత్యవేణి, లెఫ్టినెంట్ ఎం.వర లక్ష్మి, సి.ఎస్.ఓ సత్యనారాయణ, పి.డి మహేశ్వర్‌రావు, ఎ.ఎస్.ఓ ఉదయ్, ఎన్.ఎస్.ఎస్ ఆఫీసర్ సూరపు నాయుడు, సిబ్బంది, ఎన్.సి.సి క్యాడెట్లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

భోగాపురం : ఎనిమిదవ అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా మండలం వ్యాప్తంగా వేకువజాము నుంచే యోగ దినోత్సవం నిర్వహించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయం, నందిగాం అమృత్ సరోవర్ ట్యాంక్ వద్ద యోగ దినోత్సవం మండల నాయకులు,అధికారులు ఘనంగా నిర్వహించారు. అందరు ఉత్సహంగా యోగాసనాలు వేసి యోగ విశిష్టతను చాటారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచానికి భారతావని అందించిన గొప్పవరం యోగ, ప్రజల ఆరోగ్యానికి మనశ్శాంతికి ఏకాగ్రతకు ఎంతగానో ఉపయోగ పడుతుందని ప్రధాని మోదీ ప్రతిపాదనకు ప్రపంచ దేశాలు మద్దతు తెలిపాయి. కార్యక్రమంలో వైసిపి మండల కన్వినర్ ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి, ఎంపిడిఒ అప్పలనాయుడు, పడాల భానుప్రకాష్, ఎ .ఒ బంగారయ్య, ఎమ్.ఇ.ఒ బాలివల్లి చంద్రమౌళి ,బైరెడ్డి ఎర్ర అప్పలనారాయణ, ఎ పి ఒ ఆదిబాబు, ఎ పి ఎం రమణ, మండల ఉద్యోగులు, సచివాలయ ఉద్యోగులు, ఉపాధిహామీ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మెంటాడ : మండలంలోని పెద్ద మేడపల్లి గ్రామంలో గల ఆదర్శ పాఠశాల లో అలాగే మెంటాడ హైస్కూల్ లో మండల యం.పి.పి. రెడ్డి సన్యాసి నాయుడు అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ జి వేణుగోపాలరావు మాట్లాడుతూ శారీరక మానసిక ఆరోగ్యం అందించే యోగా భారతదేశంలో వేద కాలము నుంచి ఉందని యోగా వలన ఆయురారోగ్యములు చక్కగా ఉంటాయని అన్నారు . యోగాను సక్రమంగా పాటిస్తే ఆయుష్కాలం తో పాటు మంచి ఆరోగ్యం గా ఉంటారని ప్రతి విద్యార్థి వారి కుటుంబం తప్పనిసరిగా ఆచరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయుడు పాల్గొన్నారు.

నెల్లిమర్ల: యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యపడుతుందని ప్రొఫెసర్ జీఎస్ఎన్ రాజు అన్నారు. ప్రతి ఒకరు జీవితంలో మానసిక వత్తిళ్ల నుంచి బయటపడాలంటే యోగా అభ్యాసనం తప్పనిసరి అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని బుధవారం సెంచూరియన్ విశ్వ విద్యాలయంలో యోగా ప్రాధాన్యత గురించి, ఆసనాల గురించి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా ఆయన వివరించారు. ప్రతి ఒక్కరూ జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోడానికి యోగా దోహదపడుతుందన్నారు. అనంతరం కోచ్ అర్జున్ విద్యార్థులతో యోగాసనాలు చేయించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పిఎస్వీ రమణారావు, డీన్ ప్రొఫెసర్ మురళీ, అసోసియేట్ డీన్ డాక్టర్ సన్నీడియోల్ పాల్గొన్నారు.

బొబ్బిలి : ప్రపంచాన్ని ఒకే వసుదైవిక కుటుంభంగా మలిచే లక్ష్యంగా యోగ పనిచేస్తుందని రోటరీ క్లబ్ అధ్యక్షులు జెసి రాజు అన్నారు. బుధవారం స్థానిక శ్రీసూర్య రెసిడెన్సీ నందు రోటరీ అంతర్జాతీయ సంస్థ సూచనతో బొబ్బిలి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో అస్సిస్టెంట్ గవర్నర్ తూముల కార్తిక్ ఆధ్వర్యంలో 9 వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం యోగా శిక్షకురాలు జి నళిని ధ్యానం, యోగాసనాలు పై అవగాహన పరచి యోగాసనాలు, సూర్యనమస్కారాలను చేయించారు. కార్యక్రమంలో రోటరీ ప్రతినిధులు తదితర్లు పాల్గొన్నారు

పోక్సో చట్టంపై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర-చీపురుపల్లి : అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక వారోత్సవాలలో భాగంగా ఎస్పీ ఉత్తర్వుల మేరకు బుధవారం చీపురుపల్లి పట్టణ పరిధిలో గల గాయత్రి కళాశాల నందు స్టూడెంట్స్ తో సమావేశం జరిగింది. కార్యక్రమంలో చీపురుపల్లి డియస్‌పి చక్రవర్తి, సిఐ సంజీవరావు సమక్షంలో మాదక ద్రవ్యాల వినియోగం, రవాణా పై రోడ్డు ప్రమాదాలు, ఎలోప్మెంట్స్, పోక్సచట్టం పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డి.యస్.పి మాధకద్రవ్యాల వ్యతిరేకం, వినియోగం పై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

ప్రభుత్వ పనులను త్వరితగతిన పూర్తి చేయండి : ఎంపీపీ

విశాలాంధ్ర-దెంకాద : మండలంలో ప్రభుత్వ నిర్దేశించిన పనులను త్వరితగతన పూర్తి చేయాలని ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు కోరారు. బుధవారం మండల కార్యాలయంలో ఎంపీడీవో డిడి స్వరూప రాణి ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ల అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు వైసీపీ పిన్నింటి తమ్మునాయుడు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు అధికారులతో మాట్లాడుతూ నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిచేసి ప్రజలకు అందుబాటులో ఉండాలని గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజల వద్ద నుంచి వచ్చిన పనులను పరిశీలించి పూర్తిచేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

చెరువుల వద్ద ఉపాధి కూలీల యోగా

పాల్గొన్న ఎంపీడీఓ, ఏపిఓ

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని రామస్వామిపేట, సోంపురం, వేపాడ, కృష్ణారాయుడుపేట తదితర గ్రామాల్లో అమృత సరోవర్ లో భాగంగా ఎంపిక చేసిన గ్రామాలలోని చెరువుల వద్ద ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురష్కరించుకొని బుధవారం ఉపాధి వేతనదారులతో యోగా క్లాసులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ పట్నాయక్ యోగా దినోత్సవ ప్రా ముఖ్యతను వివరిస్తూ తద్వారా కలిగే లాభాలను విపులంగా వివరించారు. ప్రతి రోజు యోగా చేయగలిగితే అనారోగ్యం దరిదాపులకు రాదన్నారు. ఉపాధి హామీ ఏపీఓ ఆదిలక్ష్మి మాట్లాడుతూ ముఖ్యంగా మహిళలు యోగాను దినచర్యగా మార్చుకుంటే సత్ఫలితాలు సాధించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల టెక్నీకల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, వేతనదారులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం అమలుపై 23న సమీక్ష

విశాలాంధ్ర -విజయనగరం: షెడ్యూల్డు కులాలు, తెగల అత్యాచారాల నిరోధక చట్టం అమలుపై సమీక్ష సమావేశం జూన్ 23న కలెక్టర్ కార్యాలయంలో జరుగుతుందని జిల్లా కలెక్టర్ శ్రీమతి నాగలక్ష్మి ఎస్ తెలిపారు. ఆరోజు ఉదయం 11.30 గంటలకు జరిగే సమావేశంలో ఈ చట్టంలోని నిబంధనల అమలు, అత్యాచార బాధితులకు సహాయ పునరావాసం చర్యలు, కేసుల సత్వర విచారణ తదితర అంశాలపై సమావేశంలో సమీక్షిస్తామని పేర్కొన్నారు. జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, పర్యవేక్షణ కమిటీ సభ్యులు సమావేశంలో పాల్గొంటారని తెలిపారు.

బదిలీ అయిన ఉపాధ్యాయులకు సన్మానం

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో ఇటీవల బదిలి అయిన ఉపాధ్యాయులకు సన్మానం కార్యక్రమం నిర్వహించిన స్కూల్ సిబ్బంది. బుదవారం సీతారాంపురం పాఠశాలలో ఇంత వరకు పనిచేసి వేరే పాఠశాల కు ట్రాన్స్ఫర్ అయి వెళ్లిన మునుస్వామి కి ఎమ్ఈఓ జే.తిర్నాధరావు, సిఆర్పి, పాఠశాల చైర్మన్ కృష్ణ, గ్రామ ప్రెసిడెంట్ ఎల్లం నాయుడు, వైస్ ప్రెసిడెంట్ దేవర ఈశ్వరరావు, గ్రామ పెద్దలు, వలంటీర్లు,ఉపాధ్యాయులు బొత్స రాంబాబు, లగ్గ శ్రీనివాస్ లు గౌరవంగా సన్మానం చేశారు. అదే విధంగా పదోన్నతి పై కాలం రాజు పేట ఎమ్ పీ యూపీ స్కూల్ నుండి కాగాం జెడ్పీహెచ్ స్కూల్‌కు బదిలీపై వెళ్తున్న జామి జనార్ధన నాయుడు కి సత్కరించిన ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు.

అసంపూర్తి జగనన్న గృహాలకు రూ.20 వేలు మంజూరు

విశాలాంధ్ర-గంట్యాడ : మండలంలో గల రామవరం తదితర గ్రామాలలో జగనన్న కాలనీ పథకం కింద మంజూరై నేటికిని కొన్ని గృహములు పూర్తి నిర్మాణానికి నోచుకోలే నీ కారణం గా సదరు గృహాలను కొన్ని రకాలుగా వర్గీకరించి 20వేల రూపాయలు మంజూరు చేసినట్లుగా ఉత్తర్వులు ప్రభుత్వము జారీ చేసినదని జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పీరు బండి జైహింద్ కుమార్ తెలియజేశారు ఈ సదవకాశాన్ని లబ్ధిదారులు వినియోగించుకొని గృహ నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని సూచించారు. మండలంలో మంజూరైన 1365 గృహాలు కలవు వీటిలో లబ్ధిదారులు నేటికిని తమ గృహాలను పూర్తిచేయుటలో ఆర్థిక కారణాలు రీత్యా వెనుకబడి ఉన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ జేఈ. పంచాయతీ సెక్రటరీ మరియు కొందరు లబ్ధిదారులు పాల్గొన్నారు

అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి : కలెక్టర్ నాగలక్ష్మి

సంతకవిటి, ఆర్.ఆమదాలవలసలో విస్తృత పర్యటన

విశాలాంధ్ర/ సంతకవిటి/రేగిడి ఆమదాలవలస : అభివృద్ధి పనులను గంగా పూర్తి చేయాలని కలెక్టర్ నాగలక్ష్మి అధికా రులను ఆదేశించారు. సంత కవిటి, రేగిడి ఆమదాలవలస మండలాల్లో ఆమె బుధవారం విస్తృ తంగా పర్యటించారు. అభివృద్ధి పనులను పరిశీలించి, మండల అధికారు లపై ఆగ్రహం చెందారు. ఈ రెండు మండలాలు జిల్లా మొత్తంమీద పలు అభివృద్ధి కార్యక్రమాల అమల్లో వెనుకబడి ఉన్నాయని, అసంతృప్తిని వ్యక్తం చేశారు. అధికారుల పనితీరు మారకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు.

విత్తనాల పంపిణీ

సంతకవిటి మండలం బొద్దూరు సచివాలయం వద్ద రైతులకు కలెక్టర్ నాగలక్ష్మి వరి విత్తనాలను పంపిణీ చేశారు. నిర్మాణంలో ఉన్న సచివాలయ భవనాన్ని, ఆర్‌బికెలను తనిఖీ చేశారు. వాటిని త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. సచివాలయాన్ని జులై 5 నాటికి సిద్ధం చేయాలన్నారు. మండలంలోని అన్ని సచివాలయ భవనాలను, ఆర్‌బికెలను జులై నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. ఎక్కడా బిల్లులు పెండింగ్‌లో లేవని, పనులను వేగంగా నిర్వహించాలని సూచించారు. ఇప్పటికే పనులు పూర్తయిన భవనాలను త్వరగా ప్రారంభించాలని ఆదేశించారు. సంత కవిటి మండలం గుల్ల సీతారాంపురం, రేగిడి మండలం ఉంగరాడ మెట్ట గ్రామాల్లో నిర్మాణంలో జగనన్న కాలనీలను కలెక్టర్ పరిశీలించారు. సీతారాంపురం కాలనీలో రహదారి నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. విద్యుత్ కనక్షన్లు మంజూరు చేస్తామని చెప్పారు. ఉంగరాడ మెట్టలో ఇంకా ప్రారంభం కాని ఇళ్ల గురించి ప్రశ్నించారు. నిర్మా ణానికి మరో నెలరోజులు మాత్రమే గడువు ఉందని, వర్షాలు పూర్తిస్థాయి లో ప్రారంభం కాకముందే పనులు పూర్తిచేయాలన్నారు. ఎట్టి పరిస్థితి లోనూ జులై నాటికి మంజూరైన ఇళ్ల నిర్మాణం పూర్తి కావాలని స్పష్టం చేశారు.

సచివాలయాల తనిఖీ

సంతకవిటి మండలం గుల్ల సీతారాంపురం, రేగిడి మండలం అంబఖండి సచివాలయాలను, రైతు భరోసా కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. సిబ్బంది హాజరును పరిశీలించారు. వివిధ ప్రభుత్వ కార్యక్రమాల అమలును తెలుసుకున్నారు. పోషకాహార పంపిణీ, మధ్యాహ్న భోజన పథకం అమలు, అంగన్‌వాడీ సెంటర్ నిర్వహణ, ఎనీమియా, పోషకాహార లోపం, సంపూర్ణ పోషణ, పిల్లలకు ఆరోగ్య తనిఖీలు, గృహనిర్మాణం, విత్తన పంపిణీ తదితర అంశాలపై ఆరా తీశారు. గడప గడపకు మన ప్రభుత్వం క్రింద గుర్తించిన పనులను త్వరగా మొదలు పెట్టాలని, అప్‌లోడ్ చేసిన వెంటనే బిల్లులు మంజూరు అవుతాయని హామీ ఇచ్చారు. ప్రజలనుంచి వినతులను స్వీకరించి, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. విత్తన పంపిణీపై రైతుభరోసా కేంద్రం సిబ్బందిని ప్రశ్నించారు. నవధాన్యాల పంపిణీ వేగంగా పూర్తి చేయాలని సూచించారు.

ప్రతీ 15 రోజులకు ప్రగతి నమోదు కావాలి

ప్రభుత్వ నిర్మాణాల పనులను ప్రతీ 15 రోజులకు స్టేజ్ అప్‌గ్రేడ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రేగిడి మండలం అంఖండి జిల్లా పరిషత్ పాఠశాల, సంతకవిటి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న నాడు-నేడు పనులను పరిశీలించారు. ప్రభుత్వ నిర్మాణ పనులన్నీ ప్రతీ 15 రోజులకు అప్‌గ్రేడ్ కావాలని ఆదేశించారు. బిల్లులు ఎక్కడా పెండింగ్ లేవని చెప్పారు. సిమ్మెంటు సర్దుబాటు చేసుకోవాలన్నారు. ఫ్యామిలీ డాక్టర్ కార్యక్ర మంపై విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని వైద్య సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. సంతకవిటి మండలం కెవిఎస్ పేటలో జరుగుతున్న ఈ కార్యక్రమాన్ని పరిశీలించారు. రేగిడి మండలం అంబఖండి హెల్త్ క్లీనిక్‌ను తనిఖీ చేశారు. ఫ్యామిలీ ఫిజీషయన్ కార్యక్రమానికి వస్తున్న రోగుల సంఖ్యపై ఆరా తీశారు. ఇచ్చిన లక్ష్యం మేరకు పూర్తిస్థాయిలో రోగులకు సేవలను అందించడం లేదని ఆగ్రహించారు. వైద్యులు వస్తున్న విషయాన్ని ఆ గ్రామంలో ముందుగానే విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. అవసరం ఉన్న ప్రతీఒక్కరికీ వైద్యసేవలు అందించాలని, వారు ప్రయివేటు వైద్యులను ఆశ్రయించే అవసరం లేకుండా చేయాలని సూచించారు. గర్భిణులను రెండుమూడు నెలలకోసారైనా సమీప సిహెచ్‌సిలకు తీసుకువెళ్లి స్కానింగ్ చేయించాలని, గైనకాలజిస్టులచేత తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో చీపురుపల్లి ఆర్‌డిఓ ఎం.అప్పారావు, డిఎల్‌డిఓ నిర్మలాదేవి, సంతకవిటి మండల తాశిల్దార్ సులోచనా రాణి, ఎంపిడిఓ జివి రవికుమార్, ఏఓ రఘు, మండల వ్యవసాయాధికారి నవీన్, ఏఓ రఘు, ఆర్ డబ్ల్యూఎస్ జెఇ సంతోష్, ఈఓపిఆర్‌డి సతీష్, ఎంఇఓలు బి.శాంతకుమారి, సిహెచ్ భాస్కరావు, రేగిడి ఆమదాలవలస మండల స్పెషల్ ఆఫీసర్ జి.పెంటోజీరావు, తాశిల్దార్ టి.కల్యాణ చక్రవర్తి, ఎంపిడిఓ బిహెచ్.శంకర్రావు, ఏఓ మురళీకృష్ణ, ఎంఈఓ వరప్రసాదరావు, ఆర్‌డబ్ల్యూఎస్ జెఇ చరణ్, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కామ్రేడ్ లక్ష్మీ కి సిపిఐ ఘన నివాళులు

విశాలాంధ్ర-కురుపాం: సిపిఐ సీనియర్ నాయకులు కామ్రేడ్బిడ్డిక. లక్ష్మీ మృతి చెందిన వార్త తెలుసుకున్న సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి తోటజీవన్న నాయకులు వెళ్ళి నివాళులు అర్పించారు,, . ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కామ్రేడ్ లక్ష్మీ సిపిఐ నాయకురాలు బిడ్డిక.లక్ష్మీ విశేష సేవలు అందించారని ఆమె ఆశయాలు బతికించేందుకు ప్రతీఒక్క నాయకుడు క్రృషి చేయాలని కోరారు. కుటుంబానికి ఎల్లప్పుడూ సిపిఐ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. జిల్లా కార్యవర్గ సభ్యులు గరుగుబిల్లి సూరయ్య, జిల్లా సమితి సభ్యులు పువ్వుల ప్రసాద్ ,మోహనరావు, సింగన్న ,నరిసిములు తదితరులు ఉన్నారు.

స్టేట్ టాపర్స్ ని అభినందించిన పీవో

విశాలాంధ్ర-సీతంపేట: పదో తరగతి ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో టాపర్స్ గా నిలిచిన విద్యార్థులను ఐటిడిఎ పీవో కల్పన కుమారి బుధవారం అభినందించారు. దోనుబాయి ఆశ్రమ పాఠశాలకు చెందిన పాలక గురునాథ్ కు ఎస్టీ కేటగిరీలో రాష్ట్ర స్థాయిలో ద్వితీయ ర్యాంక్ రావడంతో సీఎం చేతుల మీదుగ రూ75వేలు చెక్కును అందజేశారు. అదే విధంగా సామరెల్లి పాఠశాలకు చెందిన సవర నందినికి రాష్ట్ర స్థాయిలో తృతీయ ర్యాంక్ రావడంతో సీఎం చేతుల మీదుగ రూ 50,000 ల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా ఇలానే బాగా చదవాలని సూచించారు. చదువే అన్ని సమస్యలకు మార్గం చూపుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో రోసిరెడ్డి, డీడీ శ్రీనివాసరావు, డిప్యుటీ డీఈవో లిల్లీరాణి, సూపరిండెంట్ దేశ్, హెచ్ ఎం సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

వాడ వాడలా యోగా దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని వాడ వాడలా ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని బుదవారం ఉదయం యోగా కార్యక్రమాలని ఘనంగ నిర్వహించారు. నేటి ఆధునిక కాలంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో యోగా ఆవశ్యకతను వివరించారు. మానసిక ఒత్తిడిని తగ్గించే విధంగా యోగా పనిచేస్తుందని తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ ఎం ఇల్లా ప్రసన్నలక్ష్మి ఆధ్వర్యంలో, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ బొబ్బిలి రేణుక, ఎన్ ఎస్ ఎస్ పిఓలు రవికుమార్, దాసరి రామకృష్ణ ఆధ్వర్యంలో, కోటసీతారాంపురం పాఠశాలలో హెచ్ ఎం చుక్క శ్రీదేవి ఆధ్వర్యంలో, ఆవాలవలస ప్రాథమిక పాఠశాలలో హెచ్ ఎం ఈదుబిల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో, గెడ్డలుప్పి కూడలి వద్ద కృషి స్కూలులో కరస్పాండెంట్ డి. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. అన్ని పాఠశాలలో యోగా దినోత్సవాన్ని నిర్వహించినట్లు ఎంఈఓ సూరిదేముడు తెలిపారు. అన్నిసచివాలయాల్లోని, ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించిన కొనేర్ల వద్ద యోగా దినోత్సవాన్ని నిర్వహించినట్లు ఎంపిడిఓ ప్రసాద్, ఏపిఓ భాను తెలిపారు.



మక్కువ : మన్యం జిల్లా పార్వతీపురం మక్కువ మండలంలోనేడు అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మక్కువ మండలంలో చెప్పుబుచ్చంపేట కాశీపట్నం కొయ్యన్నపేట శంబర వనసభద్ర పంచాయితీల దగ్గర ఉన్న అమృత సరోవార్ చెరువుల దగ్గర ఉపాధి పనులు నిర్వహిస్తున్న కూలీలతో ఆయా ఫీల్డ్ అసిస్టెంట్స్ ఆధ్వర్యంలో యోగా కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనిషికి ఆరోగ్యం ప్రశాంతత యోగాతోనే సాధ్యం అన్నారు.

పెంచిన విద్యుత్ చార్జీలు, సర్దుబాటు చార్జీలు రద్దు చేయాలి

వామపక్షాలు, ప్రజాసంఘాల ధర్నా

విశాలాంధ్ర-బెలగాం : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన విద్యుత్ చార్జీలు, సర్దుబాటు చార్జీలు రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్లు పెట్ట రాదని బుధవారం పార్వతీపురం విద్యుత్ డిఈ కార్యాలయం వద్ద వామపక్షాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్న నిర్వహించారు. ఈ నెల 30న అన్ని మండలాల విద్యుత్ సబ్‌స్టేషన్ల వద్ద ధర్నాలు చేపట్టాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా విద్యుత్ డిఈ ఆఫీస్ వద్ద ధర్నా నిరసనుద్దేశించి వామపక్ష నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో వేసవి ఎండలు మండుతుంటే ప్రజల అల్లాడుతున్నారని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ సంస్కరణ బిల్లులు అమలు చేయడంతో ఈ నెల నుండి విద్యుత్ బిల్లులు చూడగానే షాక్ కొడుతుందని, బిల్లు అమలులో భాగంగా ప్రజల కళ్ళు కప్పి దొడ్డిదారిన సర్దుబాటు చార్జీలు భారం స్మార్ట్ మీటర్ల పెట్టి సామాన్యులను దోచి కార్పొరేట్ల జేబులు నింపుతున్నారని, దొడ్డి దారిన పెంచిన విద్యుత్ చార్జీలు పెంపును, విద్యుత్ సంస్కరణ బిల్లును రద్దుచేయాలని డిమాండ్ చేశారు. అవసరమైన చోట ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయాలని, దళిత, గిరిజనులకు ఇచ్చిన సబ్సిడీని కొనసాగించాలని, అనేక గిరిజన గ్రామాల్లో ప్రభుత్వం గిరిజనులకు సబ్సిడీ బిల్లులు ఇవ్వనందన 2019 నుండి 2023 వరకు బకాయి బిల్లులు చెల్లించాలని వేల రూపాయలు బిల్లుల్లో వస్తున్నాయని, రావికోన పంచాయితీలో గిరిజనులకి ఈ విధంగా రావడంతో బిల్లులు కట్టలేమని గిరిజనులు, దళితులు బోరుమంటు న్నారన్నారు. కలెక్టర్, ప్రభుత్వ హామీ ప్రకారం గిరిజనులు, దళితులకు సబ్సిడీ బకాయి బిల్లుల డబ్బు ప్రభుత్వమే భరించాలని కోరారు. కార్యక్రమంలో వామపక్ష పార్టీలు. ప్రజా సంఘాలు, పార్వతీ పురం మన్యం జిల్లా సిపిఎం జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు, పట్టణ కార్యదర్శి గొర్లి వెంకట రమణ, సిపిఐ ఎంఎల్ నాయకులు భాస్కరరావు, రైతు కూలీ సంఘం నాయకులు వి. శ్రీను నాయుడు, న్యూ డెమొక్రసీ అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు బి. నర్సింగరావు, ముత్యాలు, లిబరేషన్ పార్టీ నాయకులు పి. భాస్కరరావు, గ్రామీణ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పి.సంగం, గిరిజన సంక్షేమ సంఘం నాయకులు పి. రంజిత్ కుమార్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై. మన్మధరావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి. ఇందిరా, ఐద్వా జిల్లా నాయకులు ఎం. గౌరమ్మ, గౌరీ, సిపిఎం పట్టణ మండల నాయకులు బి. సూరిబాబు, కె. రామస్వామి, ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు పి. రాము తదితరులు పాల్గొన్నారు.

గిరిజన గ్రామాలకు త్వరితగతిన రహదారుల నిర్మాణం : కలెక్టర్

విశాలాంధ్ర-సాలూరు రూరల్/పాచిపెంట: గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక దృష్టితో గిరి శిఖర గ్రామాలకు రహదారుల నిర్మాణాలను త్వరితగతిన చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. సాలూరు, పాచిపెంట మండలాల పరిధిలోని మారుమూల గిరిశిఖర ప్రాంతాల్లో నిర్మిస్తున్న రహదారులను పూర్తి స్థాయిలో పరిశీలించేందుకు బుధవారం విస్తృతంగా పర్యటించారు. ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన లో భాగంగా మండలంలోని సాలూరు మండలం జాతీయ రహదారి 26 నుండి కారాడ వలస వరకు అంచనా విలువ రూ.496 లక్షల వ్యయంతో సుమారు 6.8 కి.మీ , పాచిపెంట మండలం ఆజూరు గ్రామం నుండి చాకి రావివలస మీదుగా పందిరి మామిడి వలస వరకు అంచనా విలువ రూ.224 లక్షల వ్యయంతో సుమారు 3.8 కి.మీ , రొడ్డ వలస నుంచి కంకనా పల్లి మేరకు అర్ పి పి ఎల్ డబ్ల్యూ వి క్రింద నిర్మిస్తున్న తారు రోడ్డు పనులను పరిశీలించారు. రోడ్ నిర్మాణ పనుల వివరాలను ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. రహదారుల నిర్మాణాలను నిర్ణీత గడువులోగా పూర్తిచేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారుల నిర్మాణాలకు అవసరమైన అటవీ అనుమతులు పొంది వున్నందున పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. రహదారుల నాణ్యత ప్రమాణాల పర్యవేక్షణ పై ఆరా తీయగా ఇప్పటి వరకు రెండు దశలలో రాష్ట్ర స్థాయిలో నాణ్యతా ప్రమాణాలు తనిఖీలు నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. కల్వర్టు నిర్మాణాలకు అనుకూల సమయం అయినందున పనులను ప్రణాళికా బద్ధంగా సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. గిరిజన ప్రాంతాల ప్రజల రాకపోకలకు, రవాణా సౌకర్యాలు కలిగే విధంగా వీలైనంత త్వరగా పూర్తి స్థాయిలో రహదారులను వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. పనులు పరిశీలన అనంతరం సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తసీల్దార్ అర్.బాల మురళి, పంచాయితీ రాజ్ శాఖ డీ ఈ డబ్ల్యూ. వి.శర్మ, ఏఈ లు బి.శంకర్ రావు, వి.వర లక్ష్మి, ఉప తశీల్దార్ భాను ప్రకాష్, తదితరులు, పాల్గొన్నారు.

జిల్లాలో 14మంది ఎస్సైలకు బదిలీ

విశాలాంధ్ర-పార్వతీపురం: పార్వతీపురం మన్యంజిల్లాలోని 14 మంది ఎస్సైలను బదిలీచేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. పార్వతీపురం టౌన్ ఎస్ఐగా చేస్తున్న ఎస్.కె ఫకృద్దీన్ ను పాచిపెంటకు, పాచిపెంట ఎస్ఐ ఎం.వి రమణను వీరఘట్టంకు, సాలూరు టౌన్ ఎస్ఐ వి. పాపారావును డిసిఆర్బీ పార్వతీపురంకు, బత్తిలి ఎస్ ఐ కె. సీతారాంను కోటియకు, విఆర్ పార్వతీపురంలో ఉన్న వై. అమ్మాన్ రావును బత్తిలికు, డిసిఆర్బి పార్వతీపురం మన్యం పి. దినకర్ ను పార్వతీపురం టౌన్ ఎస్ఐ-1గా, కొటియాఎస్ఐ పి. నారాయణరావును పార్వతీపురం ఎస్ఐ-2గా నియామకం చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పార్వతీపురం మన్యం హెచ్ క్యూ వి. నరసింహమూర్తిని సాలూరు ఎస్ఐ-1గా, సిసిఎస్ పార్వతీపురం మన్యం ఎన్. భాస్కరరావును సాలూరు ఎస్ఐ-2గా, పార్వతీపురం మన్యం హెచ్ క్యూ బి. లావణ్యను దిశ సెల్ పార్వతీపురంకు, విఆర్ పార్వతీపురం మన్యం ఐ. రాజారావును డిసిఆర్బీ పార్వతీపురం మన్యంకు, విఆర్ పార్వతీపురం మన్యం ఎంఎస్పీ ప్రసాదరావును సిసిఎస్ పార్వతీపురంనకు ,మన్యం డిసిఆర్బీ పార్వతీపురం బి. దేముడును డిఎస్బీ పార్వతీపురం మన్యంకు, పార్వతీపురం మన్యం కె. విక్రమరావు (విఆర్) డిఎస్బీ పార్వతీపురం మన్యంగా బదిలీ చేశారు.

శ్రీనిధి రుణాలు రికవారి వేగవంతం చేయాలి

డిఆర్‌డిఏ పిడి కిరణ్‌కుమార్

విశాలాంధ్ర-కొమరాడ: వైయస్సార్ క్రాంతి పథకంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు నిధి రుణాలు రికవరీ ఏకవంతం చేయాలంటూ సిబ్బంది దృష్టి సారించాలని డిఆర్డిఏ పిడి పికిరణ్‌కుమార్ అన్నారు. బుధవారం మండలంలో వైఎస్ఆర్ క్రాంతి పథకం కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్డిఏ పిడి కిరణ్ కుమార్ మాట్లాడుతూ మండలంలో మహిళా సంఘాల సభ్యులకు ఇచ్చిన శ్రీనిధి రుణాలకు సంబంధించిన రికవరీలపై ఆరాతీశారు. రుణాల ద్వారా స్వయం ఉపాధి పొంది కుటుంబాన్ని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు శ్రీనిధి రుణాలు దోహదపడతాయన్నారు. మండలంలో ఉన్న అన్ని డ్వాక్రా సంఘాలు ఏ గ్రేడ్లు ఉండేవిధంగా చర్యలు చేపట్టాల న్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన అన్ని రుణాలకు సంబంధించి 100% రికవరీ ఉండే విధంగా సిబ్బంది పనిచేయాలని ఆయన అన్నారు ప్రభుత్వం అందజేసిన రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకొని తమ కుటుం బాలను మహిళలు ఆర్థిక అభివృద్ధి చెందాలని తెలిపారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ ఏపిఎం వెంకటరమణ సీసీలు మండల ఈవో ఏలు పాల్గొన్నారు.

తరణి మృతి సీపీఐ పార్టీకి తీరనిలోటు

విశాలాంధ్ర-పాలకొండ: జాజిమొగ్గల తరణి మృతి సీపీఐ పార్టీకి తీరనిలోటని పాలకొండ నియోజకవర్గ బాధ్యులు బుడితి అప్పలనాయుడు అన్నారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తరణి సీపీఐ పార్టీలో చురుకైన పాత్ర పోషించి నిరంతరం ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేశారు. ఈ సందర్భంగా గుర్తు చేశారు. తరణి మృతికి అంజలి ఘటిస్తూ, వారి కుటుంబానికి ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. ఆయనతోపాటు సీనియర్ కామ్రేడ్ నెల్లి సూర్యనారాయణ, ద్వారపూడి అప్పలనాయుడు, పి. రామినాయుడు, కిమిడి రామ్మూర్తి నాయుడు, పిట్ట రమణ, తదితరులు ఉన్నారు.

శారీరక ఆరోగ్యానికి యోగా దోహదం

జేసీ గోవిందరావు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: అంతర్జాతీయ యోగా దినోత్సవం పార్వతీపురంలో బుధవారం ఘనంగా జరిగింది. ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో యూనియన్ బ్యాంకు, లయన్స్ క్లబ్, యోగా శిక్షణా కేంద్రాల సౌజన్యంలో యోగా దినోత్సవం జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత%శీ% ప్రపంచంలో ప్రతీ రంగంలో తీవ్ర పోటీ నెలకొందని, దానితో మానసిక ఒత్తిడికి లోనవుతున్నా రన్నారు. శారీరక శ్రమ తగ్గిందని అందువలన చిన్న వయస్సు లోనే ఉబకాయం, మధుమేహం, రక్తపోటు వంటి వ్యాధులకు గురవుతున్నారని, మానసిక ప్రశాంతతకు, శారీరక ఆరోగ్యానికి యోగా ఎంతగానో దోహదం చేస్తుందని తెలిపారు. దీని ప్రాధాన్యత గుర్తించి ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలు యోగాను జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవంగా జరుపుకుంటున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా విద్యార్థులు చదువులలో, పోటీ పరీక్షలలో ఒత్తిడి తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, కావున విద్యార్థులు మానసిక ఒత్తిడి నుండి బయటపడుటకు ఆటలు, యోగా సాధన చేయించాలని తెలిపారు.మునిసిపల్ చైర్మన్ బోను గౌరిశ్వరి మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ, వయస్సుతో సంబంధంలేకుండా ప్రతి ఒక్కరు యోగా సాధన చేయాలని తెలిపారు. దిశా డి.ఎస్.పి. హర్షిత మాట్లాడుతూ టెక్నాలజీ, ఆధునిక సాధనాలు మూలంగా శారీరక శ్రమ తగ్గిపోయిందని, ప్రతి ఒక్కరు రోజు కనీసం 20 నిముషాలు శారీరక వ్యాయామం చేయాలని తద్వారా మానసిక, శారీరక సమతౌల్యత కలుగుతుందని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి బి. జగన్నాదరావు మాట్లాడుతూ యోగా సాధనతో ఊబకాయం, డయాబీటిస్, రక్తపోటు వ్యాదుల నుండి రక్షణ పొందవచ్చునని తెలిపారు. డి.ఐ.వి.ఆర్.ఒ. ఎల్. రమేష్ మాట్లాడుతూ మన ప్రాచీన జీవన విధానాన్ని తిరిగి స్వీకరించాలని తెలిపారు. కార్యక్రమంలో సూర్య యోగా కేంద్రం వారిచే యోగా ప్రదర్శన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆయుష్ నోడల్ అధికారి డా. టీ. హేమాక్షి, హెూమియో డాక్టర్ బి. సుశీల, లయన్స్ క్లబ్ చైర్మన్ రాజేశ్వరరావు, జిల్లా స్పోర్ట్స్ అభివృద్ధి అధికారి ఎస్.వెంకటేశ్వర రావు, యూనియన్ బ్యాంకు మేనేజర్లు రామకృష్ణ, అనన్ గుప్తా, ఓం శాంతి ప్రతినిధి పి. కె. జ్ఞానరత్నం, అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తెర్లాంలో జగనన్న సురక్ష ప్రోగ్రాం

విశాలాంధ్ర-తెర్లాం: తెర్లాం మండల కేంద్రంలో ఉన్న సచివాలయంలో ప్రభుత్వం చేపట్టిన జగనన్న సురక్ష ప్రోగ్రాం ను బుధవారం ఎమ్ ఎల్ ఓ , మరియు ఎంపిపిఐఉమా లక్ష్మీ ,జెడ్పీటీసీ ప్రతినిధి రామారావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అనంతరం వారు మాటలడతూ వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, అందరూ ప్రభుత్వం నెల రోజులు పాటు ఉచితంగా అందించే అన్ని సర్వీస్లకు కావాల్సిన డాక్యుమెంట్లు, అప్లికేషన్ ఫార్మ్ తదితరులు సేవలు పైనా సూచనలు సలహాలు ఇస్తూ ప్రజలందరికీ తెలియజేయాలని కోరారు.

ఆగస్టు 6 న వధూవరుల పరిచయ వేదిక

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: 41వ వధూవరుల పరిచయ వేదిక నిర్వహిస్తున్నట్లు ఆర్యవైశ్య యువ జన సంఘం అధ్యక్షుడు నల్లూరు నూకరాజు తెలియజేసారు. స్థానిక ఆర్యవైశ్య సంఘం భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖపట్నం, డాబాగార్డెన్స్‌లో 'అల్లూరి సీతారామరాజు విజ్ఞానకేంద్రం'లో ఆగస్టు 6 వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటల నుండి పరిచయ వేదిక జరుగుతుందన్నారు. మా సంఘం ద్వారా గత 41 సంవత్సరములుగా పరిచయ వేదిక నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సంప్రదాయ పద్ధతులలో వధూవరులను తల్లిదండ్రులును కూర్చోబెట్టి పెద్దలు సమక్షంలో వివాహాలు నిశ్చయించడం జరుగుతుందన్నారు. ఈ పరిచయ వేదికలో పాల్గొనే వారు సంప్రదించవలసిన నెంబర్ 7780149250. ఈ కార్యక్రమంలో చైర్మన్ దుర్గా సోమేశ్వరరావు,సావనీర్ చైర్మన్ వరప్రసాద్,, కంకటాల సతీష్, సలహాదారు శివకుమార్, ఆలవెల్లి శేఖర్, డిమ్స్ రాజు,వెత్సా సత్యన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కరపత్రాలు విడుదల చేసారు.

ఆర్బీఐ క్విజ్ పోటీల విజేత ఏపీఆర్ఎస్ గర్ల్స్ తాటిపూడి

విశాలాంధ్ర-శృంగవరపుకోట ఆర్బీఐ క్విజ్ పోటీల విజేతగా ఆంధ్రప్రదేశ్ గురుకుల బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు నిలిచారు. శృంగ వరపుకోట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నోడల్ అధికారి పి.హరికృష్ణ, మండల విద్యాశాఖాధికారి పెంట సత్యన్నారాయణ ఆధ్వర్యంలో గణేష్ నాయుడు (టీచర్) ఇంచార్జిగా వ్యవహరిస్తూ ఆర్బీఐ క్విజ్ పోటీలను బుధవారం నిర్వహించారు. ఈ పోటీలకు మండలంలో గల 12 ఉన్నత, ప్రాధమికొన్నత పాఠశాలలు పాల్గొన్నారు. తాటిపూడి బాలికలు ప్రధమ స్థానాన్ని కైవసం చేసుకోగా కొట్టాం జెడ్పీ విద్యార్థులు ద్వితీయ స్థానాన్ని, ధర్మవరం విద్యార్థులు తృతీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ప్రధమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా రూ. 5000/-, రూ.4000/ , రూ. 3000/- చొప్పున విజేతలకు నగదును, ధ్రువీకరణ పత్రాలను అందజేశారు.

గుండె వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

సాయి ఆసుపత్రిలో ప్రతీ బుధవారం ఉచితంగా గుండె తనిఖీ

మీడియా సమావేశంలో వెల్లడించిన డాక్టర్ శ్రీరామమూర్తి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: ప్రతీ మనిషీ ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని,ముఖ్యంగా 40 సంవత్సరాలు పైబడిన వ్యక్తులు గుండె సంబంధిత వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎప్పటికప్పుడు ఆరోగ్యం తనిఖీ చేసుకోవాలని శ్రీ సాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ ఎ.శ్రీరామమూర్తి కోరారు. బుధవారం సాయి ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.పేద వైద్యులకు వైద్య సహాయం అందించాలన్న సంకల్పంతో ఇక నుండి ప్రతీ బుధవారం గుండె సంబంధిత రోగులకు విశాఖపట్నం అపోలో ఆసుపత్రి కన్సల్టెంట్ వైద్యులు ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ శశాంక్ చందూరి గారిచే పది మంది రోగులకు ఉచితంగా తనిఖీ చేస్తామన్నారు. ప్రతీ బుధవారం మధ్యాహ్నం 1గంట నుంచి 3 గంటల వరకు డాక్టర్ శశాంక్ చే గుండె సంబంధిత తనిఖీ, ఇసిజి వంటి పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తామన్నారు. అవసరమైన వారికి 2డి ఈకో పరీక్ష అతి తక్కువ ఖర్చుకే చేస్తామన్నారు. పేద రోగులకు సాయి ఆసుపత్రిలో సాయి ట్రస్ట్ ద్వారా ఎంతో మందికి వైద్యసేవలందిస్తున్నామని, విజయనగరం ప్రజలు ఈ కార్డియాక్ సేవలను కూడా వినియోగించుకోవాలని కోరారు. కార్డియాలజిస్ట్ డాక్టర్ శశాంక్ చందూరి మాట్లాడుతూ, ప్రస్తుత సమాజంలో ఆరోగ్యం పై ప్రతీ ఒక్కరూ శ్రద్ధ కనబర్చాలని, ముఖ్యంగా చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని కోరారు. మద్యపానం, దూమపానం, వంటి చెడు అలవాట్లను విడనాడాలని, అధికంగా జంక్ ఫుడ్స్ తీసుకోరాదన్నారు. యోగా,వ్యాయామం వంటి వాటిని నిరంతర జీవన ప్రక్రియలో భాగస్వామ్యం చేసుకోవాలని సూచించారు.డాక్టర్ శ్రీరామమూర్తి చేస్తున్న సేవా కార్యక్రమాలలో తనను కూడా భాగస్వామ్యం చేయడం ఆనందనీయంగా ఉందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని కోరారు.

వైశ్య కుల సంఘం ఎన్నికల్లో ఏకగ్రీవంగా గెలిచిన వారికి ఘన సత్కారం

విశాలాంధ్ర-సాలూరు టౌన్: వైశ్య కుల సంఘ ఎన్నికలలో ప్రెసిడెంట్, సెక్రటరీ, కోశాధికారులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అని వైయస్సార్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి జరజాపు సూరిబాబు, జెసిఎస్ కన్వీనర్ గిరి రఘు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంగళవారం సాలూరు పట్టణ వైశ్య కులసంఘ ఎన్నికలు జరుగగా విజయం సాధించిన వారిలో ఏకగ్రీవంగా ఎన్నికైన (ప్రెసిడెంట్)గా మండవిల్లి సాంబశివ రావు,(సెక్రెటరీగా) రాపాకనాగసాయి (కోశాధికారిగా) ఎన్నికలో పాల్గొని 194 ఓట్లు మెజార్టీతో గెలిచిన బలభద్రుని శ్రీనివాసరావు వీరికి పూలదండ వేసి దుస్సాలువాలతో ఘనంగా సత్కరించారు. పట్నంలో వారి స్నేహితులు అయినా వైయస్సార్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి జరజాపు సూరిబాబు, సాలూరు పట్టణ (జేసీఎస్ కన్వీనర్) గిరిరఘు, (సాలురు లారీ ఓనర్ ప్రెసిడెంట్) ఇందుపూరి నారాయణరావు, సాలూరు (లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్) కర్రివెంకట్రావు, ప్రముఖ (న్యాయవాది) సీబీ శేఖర రావు, సాలూరు (కో-ఆపరేటివ్ బ్యాంక్) వైస్ ప్రెసిడెంట్ పువ్వల శ్రీనివాసరావు అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేశారు.

22 మద్యం సీసాలతో ఒకరి అరెస్ట్

విశాలాంధ్ర - బొబ్బిలి : స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఇన్స్పెక్టర్ ఆర్. జైభీమ్,మరియు జిల్లా టాస్క్ ఫోర్స్ టీమ్ కలసి బొబ్బిలి మండలం పరిధి లో గల అలజంగి గ్రామానికి కి చెందిన పైలా సత్యం నాయుడు మద్యం సీసాలు అమ్ముతుండగా 22 మద్యం సీసాల తో పట్టుకుని కేసు నమోదు చేసి, అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించినట్లు విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సీఐ మాట్లాడుతూ ఎవరైనా అక్రమంగా మద్యం సీసాలు మరియు నాటుసారా లు విక్రయిస్తే 9440902372 కు సమాచారం అందించాలని కోరారు. ఈ దాడుల్లో జిల్లా టాస్క్ ఫోర్స్ సీఐ ఎన్. రాజేశ్వరి వారి సిబ్బంది, ఎస్. ఐ. చిన్నం నాయుడు సిబ్బంది చంద్ర ప్రసాద్, ఆదినారాయణ లు పాల్గొన్నారు.

బ్యాంకింగుపై విద్యార్థులు అవగాహన పొందాలి : బీఎం జగదీశ్

విశాలాంధ్ర-సీతానగరం: బ్యాంకింగు వ్యవస్థపై, బ్యాంకు లావాదేవీలు నిర్వహణపై విద్యార్థులకు అవగాహన అవసరమని స్థానిక యూనియన్ బ్యాంకు బ్రాంచి మేనేజర్ కె. జగదీష్ తెలిపారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సూచనలమేరకు మండలంలోని తొమ్మిదిప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఆర్థిక చేరికపై మండల స్థాయి క్విజ్ పోటీలు బుధవారం స్థానిక ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. బ్యాంకు సేవలు గూర్చి వివరించారు. క్విజ్ పోటీల్లో ఆర్.వెంకమ్మపేట జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల, నిడగల్లు జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల,సీతానగరం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థులు ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు సాధించినట్లు తెలిపారు. ఈనెల 28న నిర్వహించనున్న జిల్లా స్థాయి క్విజ్ పోటీలో మొదటి మూడు స్థానాల్లో ఎంపికైనవిజేతలు పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో ఎంఈఓ జి.సూరిదేముడు, హెచ్ ఎం ఇల్లా ప్రసన్నలక్ష్మి, ఆయాపాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంఈఓల జాబ్ చార్టు విడుదల చేయాలి

హెచ్ఎంలు పోయిన హైస్కూల్స్ ఉపాధ్యాయుల జీతాలు చెల్లింపుకు చర్యలు తీసుకోవాలి :యుటిఎఫ్

విశాలాంధ్ర-బెలగాం: మండల విద్యాశాఖకు ఎంఈఓ-1, ఎంఈఓ-2 పోస్టులు ప్రభుత్వం కేటాయించిందని అయితే వీరికి జాబ్ చార్టు కేటాయించలేదని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్. మురళీ మోహనరావు అన్నారు. ప్రింట్ మీడియాలో, సోషల్ మీడియాలో వీరి అధికారాలు హల్చల్ చేస్తున్నాయని కానీ ప్రభుత్వం జీఓ రూపంలో ఇంతవరకు ఉత్తర్వులు ఇవ్వలేదన్నారు. ఇప్పటికైనా స్పష్టమైన ఉత్తర్వులు ఇచ్చి గందరగోళానికి తెరదించాలని కోరారు. ఇటీవల క్రమబద్ధీకరణ పేరుతో 137మంది విద్యార్థులు లోపు ఉన్న హైస్కూళ్లలో హెచ్ఎం పోస్టులను రద్దు చేసారని, ఈ పాఠశాలల్లో ప్రస్తుతం హెచ్ఎం పోస్టు లేక పోవడం వలన ఆయా పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయుల జీతాలు చెల్లించడానికి డ్రాయింగ్ ఆఫీసరు లేరని అన్నారు. జీతాలు బిల్లులు పెట్టుకోవడానికి 4 రోజులు సమయం మాత్రమే ఉందని ఈలోగా జీతాలు చెల్లించడానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పేదల సంక్షేమంపై మోడీ కార్యక్రమాల వివరణ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: మంగళవారం భారతీ య జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో మీడియా సమావేశం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా జిల్లా బిజెపి అధ్యక్షురాలు రెడ్డి పావని హాజరయ్యారు ఈ సందర్భంగా మాట్లాడుతూ నరేంద్ర మోడీ 9 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అభివృద్ధి, సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమం విషయంలో ప్రధాని నరేంద్ర మోడీ తీసుకున్న అనేక కార్యక్రమాలను వివరించారు.ఈ సందర్భంగా విభజన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం కేటాయించిన అనేక ప్రాజెక్టుల గురించి, హైవే రోడ్ల విస్తరణ, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా నేడు జరిగే బిజెపి భారీ బహిరంగ సభ స్థానిక విజయనగరం బాలాజీ కూడలిలో ఏర్పాటుచేశారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా ముంబై నార్త్ ఈస్ట్ పార్లమెంట్ సభ్యులు మనోజ్ కొటక్ మరియు బిజెపి రాష్ట్ర నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఈ సభను జయప్రదం చేయవలసిందిగా జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తీగల హరనాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు దంతినాడ అప్పల చారి, పతివాడ రాజేష్, విజయనగరం అసెంబ్లీ కన్వీనర్ బొబ్బిలి శ్రీను, రాజాం అసెంబ్లీ కన్వీనర్ గొద్దు పద్మ, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు కాళ్ళ నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

పట్టణ ఎస్ఐ ఫక్రుద్దీన్ బదిలీ

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: పట్టణ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న ఫక్రుద్దీన్ కు సాలూరు నియోజకవర్గం పాచిపెంట పోలీస్ స్టేషన్ కు బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. డిసిఆర్బి ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న దినకర్ కు పార్వతీ పురం టౌన్-1 ఎస్సై గాను, కొటియ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న నారాయణరావుకు పార్వతీపురం ఎస్సై రెండుగా బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

షెడ్యూల్ కులాల వారికి శత శాతం పనులు కల్పించాలి

విశాలాంధ్ర-తెర్లాం: మండల పరిషత్ కార్యాలయంలో బుధ వారం ఉపాధిహామీ సిబ్బందితో సమీక్షను నిర్వహించిన ఎంపీడీఓ ఎస్.రామకృష్ణ. ఈ సందర్భంగా పనిదినాల కల్పన, చెత్తనుండి సంపద కేంద్రముల నిర్మాణాలు, హార్టికల్చర్ అంచనా వివరములు, అవెన్యూ ప్లాంటేషన్, పనుల నిర్వహణ మరియు కొలతలు, వేతన పనుల బిల్లుల చెల్లింపులు, సగటు వేతనం, ఎమ్.బుక్ నిర్వహణ తదితర అంశాలపై సమీక్షను నిర్వహించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ వేతనదారులు ఎవరుకూడా నష్టపోకుండా పనిదినాలు కల్పించాలని గతసమావేశాలలో చాలా సార్లు చెప్పారని కానీ కొన్ని పంచాయతీలలో శతశాతం పనిదినాలు పూర్తిచేయడంలో విఫలం అవుతున్నారనిఅన్నారు. మరియు షెడ్యూల్ కులాల వారికి పనుల కల్పన శతశాతం కల్పించాలని, ప్రతీ వేతనదారుడు పనికి సమయానికి వచ్చి అప్పగించిన కొలతలు పూర్తిచేసుకొనేట్లు చూడాలని క్షేత్ర సహాయకులకు ఆదేశించారు. మరియు టెక్నికల్ అసిస్టెంట్లు క్షేత్రస్థాయి పర్యటనలలో పనులు జరుగుతున్న ప్రాంతాలను పరిశీలన చేయాలని, కొత్త పనులను గుర్తించి తదుపరి చర్యలకు ఆమోదం తీసుకోవాలని, వేతన చెల్లింపులు ఎప్పటికి అప్పుడు పూర్తి చేయాలని, ఎం.బుక్ లు సక్రమంగా నిర్వహించాలని, మరియు చెల్లింపులు సకలములో ఆన్లైన్ నందు అప్లోడ్ చేయాలని కంప్యూటర్ ఆపరేటర్లకు ఆదేశించారు.

మనస్సు, శరీరాన్ని కలిపే పురాతన కళ యోగా...

ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : యోగా అనేది మనస్సు, శరీరాన్ని కలిపే పురాతన కళ అని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు అన్నారు. బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భముగా ఎస్.కోట మండలం ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్సీ రఘురాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ యోగా అనేది మన శరీరంలోని అన్ని అంశాలను సమతుల్యం చేయడం ద్వారా మనం చేసే వ్యాయామం అని, అదనంగా ఇది మనకు ధ్యానం, విశ్రాంతి తీసుకోవడానికి సహాయ పడుతుందని స్పష్టం చేశారు. యోగా మన మనస్సును పదును పెట్టడంలోను, మన తెలివితేటలను మెరుగు పరచడంలో సహాయపడుతుందన్నారు. తదుపరి, పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన యోగాసనాలను అసక్తితో తిలకించి వారిని అభినందించారు. అనంతరం, పాఠశాలలో నూతనముగా ప్రారంభించబడిన ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట ఎం.పి.పి సండి సోమేశ్వరరావు, జెడ్పీటిసి సభ్యులు ఎమ్.వెంకటలక్ష్మి, వైస్ ఎం.పి.పి ఇందుకూరి సుధారాజు, స్థానిక సర్పంచ్ గాలి సన్యాసయ్య, ఎం.పి.టి.సి కనకమహాలక్ష్మి, స్కూల్ కమిటీ చైర్మన్ తగరంపూడి రమణ, గ్రామ పెద్దలు జోగారావు మాస్టారు, మహాలక్ష్మినాయుడు, సీతారాంపురం ఎం.పి.టి.సి సన్యాసప్పుడు, వార్డు మెంబర్ గణేష్, మామిడిపల్లి మాజీ సర్పంచ్ రమణ, కిషోర్ రాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీరాములు, యోగా ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

శృంగవరపుకోట: మండలంలోని భవాని నగర్ గ్రామంలో గల డాక్టర్ వరలక్ష్మి సీబీఎస్ఈ పబ్లిక్ స్కూల్లో అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాల బాలికలు ఎంతో ఉత్సాహంగా యోగా విన్యాసాలు, ఆటపాటలతో అందరిని అలరించారు. ఈ సందర్భంగా డాక్టర్ వరలక్ష్మి స్కూల్ ప్రిన్సిపల్ కండిపల్లి రమేష్ మాట్లాడుతూ యోగ మన నిత్య జీవన విధానంలో ఒక భాగం కావాలని సూచించారు. యోగా ప్రాముఖ్యత, భారతీయ ఔన్నత్యం, విశిష్టతను గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో యోగ విన్యాసాలు, చార్ట్ మేకింగ్, క్విజ్ కాంపిటేషన్, యోగ ప్రతిజ్ఞ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆసుపత్రుల ప్రాంగణాల్లో యోగా

సీతానగరం: ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని బుదవారం బూర్జ ఆయుర్వేద వైద్య కేంద్రం ఆవరణలో యోగాకార్యక్రమాలని ఘనంగ నిర్వహించా మని ఆయుష్ వైద్యులు తెర్లి హేమాక్షి చెప్పారు.తాను జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా కార్యక్రమంలో పాల్గొనగా బూర్జలో డాక్టరు ప్రసన్న కుమార్, యోగా ఇన్స్ట్రక్టర్ రూప ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.నేటి ఆధునిక కాలంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో యోగా ఆవశ్యకతను వివరించారు. మానసిక ఒత్తిడిని తగ్గించే విధంగా యోగా పనిచేస్తుందని తెలిపారు. సీతానగరం, పెదఅంకలం ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల వద్ద వైద్యులు శిరీష,ఉషారాణి, రాధాకాంత్ సిబ్బంది పాల్గొని యోగాను నిర్వహించారు. సచివాలయంలలో వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఉపాధి పనులవద్ద యోగా

సీతానగరం: ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం 35గ్రామపంచాయతీల్లో కొత్తగా ఏర్పాటు చేసిన కొనేర్లువద్ద, పనులు వద్ద వేతన దారులతో యోగాకార్యక్రమాలను నిర్వహించామని ఎంపిడిఓ ఎం ఎల్ ఎన్ ప్రసాద్, ఏపిఓ భానులు తెలిపారు. జిల్లా అధికారుల అదేశాలు సూచనలు సలహాల మేరకు నేటి ఆధునిక కాలంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో యోగా ఆవశ్యకతను వివరించారు. మానసిక ఒత్తిడిని తగ్గించే విధంగా యోగా పనిచేస్తుందని తెలిపారు. అప్పయ్యపేట గ్రామంలో కోనేరువద్ద జరిగిన యోగా కార్యక్రమంలో సర్పంచ్ తేరేజమ్మ, ఎంపిటిసి బురిడి కుసుమ కుమారి సూర్యనారాయణ, వేతన దారులు, ఫీల్డ్ అసిస్టెంట్ అప్పల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం టౌన్ : మనిషి భౌతిక, మానసిక, ఆధ్యాత్మికత మూడింటి మధ్య సమతుల్యతను అభివృద్ధి చేయడంలో యోగా సహాయపడుతుందని ఏపీ బీజేపీ స్వచ్ భారత్ కో కన్వీనర్ కుసుమంచి సుబ్బారావు పేర్కొన్నారు. బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఎల్లైడ్ సొసైటీ లో కుసుమంచి సుబ్బారావు అధ్యక్షతన, శ్రీ సత్య సాయి ధ్యానమండలి వ్యవస్థాపక అధ్యక్షులు భిక్షమయ్య ఆధ్వర్యంలో సామూహిక ధ్యానం, యోగాను, ఆసనాలను ప్రదర్శించారు. అలాగే ఆర్ అండ్ బి కృషి భవనంలో గడిచిన తొమ్మిది సంవత్సరాలలో భారతీయ జనతా పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాల చిత్రాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పిరమిడ్ సొసైటీ రామారావు, శ్రీ యోగా శ్రీనివాసరావు, సత్య సాయి ధ్యానమండలి శశిభూషణం, గంగునాయుడు తదితరులు పాల్గొన్నారు.

యోగసాధన దినచర్యగా మారాలి : సిటియు విసి ప్రొఫెసర్ తేజస్వి కట్టిమని

విజయనగరం టౌన్ : యోగ అనేది భారత దేశం లో అనాదిగా ఆచరిస్తున్న ఒక అద్భుత సాధనమని, యోగ సాధన నిత్యా జీవితంలో ఒక భాగంగా మారాలని దానిద్వారా శరీరక ఆరోగ్యము, మనస్సు బుద్ధి, నడవడిక కుదిరి మంచి ఆరోగ్య కరమైన జీవన విధానం అలవడు తుందని సిటియు విసి ప్రొఫెసర్ తేజస్వి కట్టిమని పిలుపునిచ్చారు. అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం లో యోగ దినోత్సవ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో గిరిజన విశ్వ విద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ టి.వి.కట్టిమని పాల్గొని విద్యార్థి దశనుంచే యోగ సాధన అలవాటు చేసు కోవాలని, యోగ సాధన చెయ్యడం వాళ్ళ చురుకు తనం, వాక్చాతుర్యము, నిశిత బుద్ధి చిగురించి ఆ వ్యక్తి ఉన్నత శిఖరాలు అధిరోహించే మార్గం సుగమ మౌతుందని తెలిపారు. కార్యక్రమములో ముఖ్య వక్తలు డీన్స్ ప్రొఫెసర్ టి. శ్రీనివాసన్, ప్రొఫెసర్. యం .శరత్ చంద్ర బాబు మరియు ప్రొఫెసర్ జితేంద్రమోహన్ మిశ్ర మాట్లాడుతూ యోగా యోగ సాధనలో గల అష్టాంగాలు ఉంటాయని, వాటి సాధన వలన శరీరములో వివిధ ఇంద్రియాలకు ఎలాంటి ప్రయోజనాలు చేకూరుతాయి మరియు మానసికముగా అవి ఎలాంటి ప్రయోజలు కలుగ జేస్తానే శాస్త్రీయంగా విశ్లేచించి విషయాలు తెలియ జేసారు. యోగా గురు శ్రీ కృష్ణారావు రావు ఈ కార్యక్రమములో పాల్గొన్న అందిరిచే కొన్ని ముఖ్యమైన యోగా ఆసనాలను అబ్యాసం చేసినారు. కార్యక్రమములో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేసన్ ప్రొఫెసర్ కివాడే, అసోసియేట్ మరియు అసిస్టెంట్ ప్రొఫెసర్లు మరియు యూనివర్సిటీ విద్యార్థులు మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు

సీతంపేట: వైటీసీలో ఐటిడిఎ పీవో ఆధ్వర్యంలో నిర్వహించారు. యోగా వల్ల మానసిక ప్రశాంతత, చురుకుదనం అలవాటుపడి, రోజంతా ఉల్లాసంగా ఉండడానికి దోహదం చేస్తుందని అన్నారు. ప్రతీ ఒక్కరు యోగాను అలవాటు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో రోసిరెడ్డి, డీడీ శ్రీనివాసరావు, తహసీల్దార్ నరసింహమూర్తి, గురుకులం సెల్ ఇంచార్జ్ వెంకటేశ్వర్లు, ఏఎంవో కోటిబాబు, స్పోర్ట్స్ ఇంచార్జ్ జాకబ్ దాయానందం, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సాయి కృష్ణా వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో' అంతర్జాతీయ యోగా దినోత్సవం

విజయనగరం టౌన్ : అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శ్రీ సాయి కృష్ణా వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక అయ్యన్న పేట జంక్షన్ వద్దనున్న నడక మైదానంలో యోగా దినోత్సవాన్ని క్లబ్ అధ్యక్షుడు చెల్లూరు శ్రీనివాసరావు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్- 102 గవర్నర్ కర్రోతు సత్యం హాజరయ్యారు. ముందుగా శ్రీ సాయి కృష్ణా వాకర్స్ క్లబ్ యోగా గురువు చక్రధర్ పట్నాయక్ యోగా యొక్క విశిష్టతను సభ్యులందరికి వివరిస్తూ.. ఆసనాలు వేయడం వల్ల ప్రాముఖ్యతను తెలిపి,క్లబ్ సభ్యులచే ఆసనాలు, ప్రాణాయామం చేయించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన కర్రోతు సత్యం మాట్లాడుతూ పతంజలి రచించిన యోగ నేడు విశ్వజనీనమై ప్రపంచంలో సుమారు 180 దేశాలకు పైగా యోగ వినియోగప్రక్రియ వెలుగొందుతుందని అన్నారు. యోగా గురువు చక్రధర్ పట్నాయక్ కు వాకర్స్ క్లబ్ పెద్దలంతా సత్కరించారు. కార్యక్రమంలో శ్రీ సాయి కృష్ణా వాకర్స్ క్లబ్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ ఎ.ఎస్. ప్రకాశరావు మాష్టారు, గౌరవ సలహాదారులు ఎ.తిరుపతి రావు,ఉపాధ్యక్షుడు వై.నలమహారాజు, కోశాధికారి గోవిందరావు, జాలీ వాకర్ గోవింద్, క్లబ్ సీనియర్ సభ్యులు వల్లూరి శ్రీనివాసరావు, తాడ్డి ఆదినారాయణ, పైడయ్య తదితరులు పాల్గొన్నారు.

యోగా భారతీయుల సంపద : ఆశయ సంస్థ అధ్యక్షులు రెడ్డి రమణలి



చీపురుపల్లి: చీపురుపల్లిలోని కాలేజ్ క్రీడా మైదానంలో ఆశయ యూత్ అసోషియేషన్ వారి అధ్వర్యంలో ఆశయ సంస్థ అధ్యక్షులు రెడ్డి రమణ యువతకు యోగా అసనాలు ప్రాణవాయువు నేర్పించారు అయన మాట్లాడుతూ యోగా అనేది భారతదేశం సంపదని అలాటిది ఈ రోజు ప్రపంచ దేశంలో జరుగుతుంది ని ప్రజలు అందరు యోగా చేసి ఆరోగ్యంగా వుండలని అలాగే ప్రతి ఒకరు ప్రతిరోజు యోగా అసనాలు నేర్చుకోవలని దేశం లో యోగా నేర్చుకోని అనేక మంది రోగాలు దూరంగా వున్నారని చాలా మంది యోగా అంటే శారీరక వ్యాయామము, కేవలంకొన్ని శారీరిక కదలికలు (ఆసనాలు)ఇంకా శ్వాస ప్రక్రియ అని మాత్రమే అనుకుంటారు. కానీ నిజానికి మానవుని యొక్క అనంతమైన మేధాశక్తి , ఆత్మశక్తిల కలయిక.యోగా అని అన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ నాయకులు కోసిరెడ్డి రమణ, ఆర్మీ రుంకాన శివ, అక్షణ, చిలకయ్య, చంటి. యువత పాల్గొన్నారు.

యోగ సాధన తో మానసిక ప్రశాంతత : న్యాయమూర్తి బి కనకలక్ష్మి

గజపతినగరం : యోగాతో మానసిక ప్రశాంతత ఆరోగ్యం కాపాడు తోందని కోర్టు న్యాయమూర్తి బి కనక లక్ష్మి అన్నారు బుధవారం యోగా దినోత్సవం పురస్కరించుకొని గజపతినగరం కోర్టు ఆవరణలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు ప్రతిరోజు కొంత సమయాన్ని యోగాకు కేటాయించాలన్నారు ఈ కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు మరియు ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బెలగాం : హైకోర్టు అదేశాల మేరకు పార్వతీ పురం కోర్టు ప్రాంగణం లో బుధవారం అదనపు జిల్లా జడ్జి పార్వతీపురం మండల న్యాయ సేవల కమిటీ చైర్మన్ ఎస్. దామోదరరావు ఆధ్వర్యంలో యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగ చేయడం వల్ల శారీరక మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యంగా ఉండవచ్చన్నారు. శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవడానికి యోగా ఒక గొప్ప మార్గం. యోగా చేయడం వల్ల మీ మనస్సు, శరీరం రెండింటినీ ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. రోజువారీ యోగా ఒత్తిడిని తగ్గిస్తుంది. అంతర్గత రక్త ప్రసరణను మెరుగుపరుస్తుందని ప్రతిరోజు యోగాను నిత్యకార్యక్రమంలో పెట్టుకొని యోగా చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎ. రమేష్, అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ డి. సౌజన్య, న్యాయవాదులు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

కురుపాం: కురుపాం ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎం రోహిణీ రావు ఆధ్వర్యంలో కోర్టు ఆవరణలో ప్రపంచ యోగా దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. ఈసంద ర్భంగా యోగా తరగతి నిర్వహించి ప్రాముఖ్యత ,ప్రయోజనాలు వివరించారు. యోగా తో శారీరక ,మానసిక ఉత్తేజం లభిస్తుందని ప్రతీఒక్కరూ యోగా అలవాటు గా చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో న్యాయ వాది బరాటం చంద్ర మౌళి ,మండల న్యాయ సహాయ ప్రతినిధులు అంధవరపు. కోటేశ్వరరావు, గొటారి.వెంకటరావు ,బి.గోవిందా తదితరులు పాల్గొన్నారు.

వంగర : మండలంలో అంతర్జాతీయ యోగాదినొత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.మండలంలో తలగాం సచివాలయంలో సిబ్బందితో యోగా ను ఎంపిడివో వి. శ్రీనివాసరావు,అరసాడ హైస్కూల్లో విద్యార్థులతో వ్యాయామ ఉపాధ్యాయులు తెంటు రవికుమార్ యోగాను విద్యార్థులతో చేయించారు. అనంతరం ఎంపిడివో శ్రీనివాసరావు, అరసాడ హైస్కూల్ హెచ్ ఎం ఖండాపు జగదీశ్వరి యోగా చేయటం వల్ల కలిగే ఉపయోగా లను వారు వివరించారు.ప్రతీ ఒక్కరూ యోగాను చేసి ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ఎంతో అవసరమన్నారు. యోగాసనాల ద్వారా అనేక ప్రయోజనాలు నిరూపింపబడినాయిగా వర్ణించారు.శరీరం పూర్తిగా క్రమబద్ధంగా పెరగటంతోపాటు అందం, అన్ని గ్రంథులు నియమంగా ప్రవిస్తాయనీమలినాలన్నీ పూర్తిగా ధమనుల ద్వారా బైటపడమే కాకుండా శ్వాస వ్యవస్థ అదుపులో ఉండటం వలన అనేక శారీరక మానసిక లాభాలు పొందటంతో బాటు ఊపిరితిత్తులు శక్తివంతంగా పని చేస్తాయన్నారు. స్థూల శరీరంతోపాటు సూక్ష్మ శరీరం మీద, ముఖ్యంగా మనస్సుమీద కూడా మంచి ప్రభావం ఉంటుందన్నారు.యోగాసనాలవల్ల వీర్యాన్ని నియంత్రించి, రక్షించుకుని దానిని ఊర్ధ్వగామినిగా మార్చవచ్చునని, సహనం, దృఢత్వం, ఆత్మసంయమనం, ఆత్మవిశ్వాసం, దృఢ సంకల్పం వింటి మంచి గుణాలు వృద్ధి చెందుతాయనిచెప్పారు.

జగనన్న సురక్ష కార్యక్రమంపైఅవగాహన

విశాలాంధ్ర -సీతానగరం: ఈనెల 23న రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభం చేస్తున జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని ఎంపిడిఓ ప్రసాద్,తహశీల్దార్ ఎన్వీ రమణలు పిలుపు నిచ్చారు.బుధవారం స్థానిక మండల పరిషత్తు సమావేశమందిరంలోజగనన్న సురక్ష కార్యక్రమ నిర్వహణపై పంచాయతీ కార్యదర్శులు, గ్రామరెవెన్యూ అధికారులు, సచివాలయాల వెల్ఫేర్, డిజిటల్ సహాయకులకు శిక్షాణాకార్యక్రమంను నిర్వహించారు. జిల్లాలో 24నుండి నిర్వహించనున్న జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు వీలైనంత ఎక్కువ సర్వీసులు అందించాలన్నారు. సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు ప్రతీ ఇంటికితిరిగి వారిసమస్యలను తెలుసుకోవాలని, సమస్యలను సంబంధిత పోర్టలునందు నమోదు చేయాలని, వాటిపై విచారణ నిర్వహించి, గ్రామంలో పర్యటించే మండలటీం ద్వారా సదరుసమస్యలకు పరిష్కారం చూపాలని తెలిపారు. ఈకార్యక్రమంలోనే ప్రజలకు అవసరమైన కుల, ఆదాయ దృవపత్రాలు, జనన, మరణ దృవపత్రా లు, ఫ్యామిటీ మెంబరు సర్టిఫికెట్స్, వివాహ సర్టిఫికెట్స్, మ్యుటేషన్లు తదితర సమస్యలు ఉంటే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. సర్టిఫికెట్స్ జారీ, మ్యుటేషన్లు చేయునపుడు నిబంధనలు పాటించాలని తెలిపారు.మండలములో రెండు మండలటీంలను ఉంటాయని చెప్పారు. ఒకటీం తహశీల్దారు ఆద్వర్యంలో ఉం టుందని,మరొక టీం ఎంపిడిఓ ఆద్వర్యంలో ఉంటుందని, లబ్ధిదారులకు ఇచ్చే దృవీకరణ పత్రాల జారీలో కమిటీలు విచారణ అనంతరం మండల టీంచే సర్టిఫికెట్స్ ఇస్తామని చెప్పారు.

బాధితులకు అండ :మాజీ ఎంపీపీ కంది

విశాలాంధ్ర-డెంకాడ: :నెల్లిమర్ల నియోజకవర్గం డెంకాడ మండలం చొల్లంగిపేట గ్రామం రెల్లిపేటలో ఇటీవలే 5 పూరి ఇల్లులుకాలిపోయి విషయం తెలుసుకున్న తెలుగు దేశం పార్టీ నాయకులు అగ్ని ప్రమాద బాదితులను పరామర్శించి నిత్య అవసరాల సరుకులు , వంట సామాగ్రిలు , మొదలగిన వస్తువులు అందజేసి తెలుగు దేశం పార్టీ తరుపున భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నెల్లిమర్ల నియోజకవర్గం తెదేపా సీనియర్ నాయకులు కంది చంద్రశేఖర రావు మాజీ %ాజ% పతివాడ అప్పలనారాయణ డెంకాడ మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లె భాస్కర్ రావు మాజీ నీటి ఆనకట్ట ఛైర్మెన్ కలిదిండి రంగరాజు, మాజీ ఎంపీటీసి జగదీస్ రాజు , బూర్లి రవి , బగ్గ రామారావు యడ్ల సూరిబాబు , మహంతి శ్రీను , తొత్తడి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా వైద్యాధికారి ఆకస్మిక తనిఖీలు

విశాలాంధ్ర-కురుపాం: పార్వతీ పురం మన్యం జిల్లా డిఎంహెచ్ఓ డాక్టర్ బి.జగన్నాథరావు రావాడ రామభద్ర పురం ప్రాధమిక ఆరోగ్య కేంద్రం ను బుధవారం ఆకస్మిక తనిఖీచేపట్టారు. ఈ సందర్భంగా ఆసుపత్రి లో ల్యాబ్ ,ఫార్మసీ, లేబర్ రూమ్ ,వార్డ్, ఆసుపత్రి పరిసరాలు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది ,ఏఎన్ఎం పనితీరు అడిగి తెలుసుకున్నారు. రోగులకు అందుతున్న సేవలు స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫ్యామిలీ ఫిజీషియన్ నోడల్ ఆఫీసర్ ఎం.వినోద్ కుమార్, డాక్టర్ పి.శ్రావణ్ కుమార్, డాక్టర్ సాయి ప్రసన్న, హెల్త్ సూపర్వైజర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో వేగవంతంగా
గడప-గడపకు మన ప్రభుత్వం పనులు

విశాలాంధ్ర ,పార్వతీపురం: జిల్లాలో గడప- గడపకు మనప్రభుత్వం కార్యక్రమ పనులు వేగవంతంగా జరగడంతో పాటు పనులకు తగ్గ చెల్లింపులు కూడా జరుగుతున్నట్లు, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి డాక్టర్ ఎం.వి.ఆర్.కృష్ణాజీ, డ్వామా పిడి కె. రామచంద్రరావులు తెలిపారు. బుధవారం వారిద్దరు కలసి జిల్లా పంచాయతీ రాజ్ కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. ముందుగా పంచాయతీ రాజ్ ఈఈ మాట్లాడుతూ నూతనజిల్లా ఏర్పడిన తరువాత కలెక్టరు మరియు ప్రజాప్రతినిధుల సహకారంతో జిల్లాలో అభివృద్ధిపనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. నిర్మాణదారులకు రావలసిన బకాయిలు మొత్తం ఇంతవరకు చెల్లించడం జరిగిందని, ఇకముందు కూడా పనులు పూర్తయిన వెంటనే సకాలంలో చెల్లింపులు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 313 గ్రామసచివాలయాలు, 302 రైతుభరోసాకేంద్రాలు, 196 వై.ఎస్.ఆర్. ఆరోగ్య కేంద్రాలనిర్మాణాలు మొదలు పెట్టడం జరిగిందన్నారు. పనులు చేపట్టి బిల్లులు అందజేసిన వారంరోజులలో చెల్లింపులు జరుగుతున్నాయని, మిగిలిన పనులకు కూడా వెంటనే చేపట్టి పనులు పూర్తిచేయడం జరుగుతుందని తెలిపారు.

జూలై 1 నుంచి సురక్ష శిబిరం

మేయర్ విజయలక్ష్మి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: జగనన్న సురక్ష పథకం ద్వారా ప్రజలకు మరింత సులభతరంగా ధృవీకరణ పత్రాలు మంజూరుచేసే బృహత్తర కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని మేయర్ విజయలక్ష్మి పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది పాల్గొన్న ఈ సమావేశంలో జగనన్న సురక్ష పథకం ఆవశ్యకత, ప్రయోజనాలను గూర్చి వివరించారు. జగనన్న సురక్ష పథకం ద్వారా ప్రజలకు అవసరమైన 11 రకాల ధ్రువీకరణ పత్రాలను పూర్తి ఉచితంగా అందజేయనున్నట్లు చెప్పారు. ఇందుకుగాను నగరపాలక సంస్థ ద్వారా రెండు టీములను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈనెల 24వ తేదీ నుండి వాలంటీర్లు అందరూ ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించి ప్రజలకు అవసరమైన ధ్రువీకరణ పత్రాల వివరాలను సేకరిస్తారన్నారు. అవసరమైన డాక్యుమెంట్లను సిద్ధం చేసుకోవాలని ప్రజలను కోరారు. జూలై 1 నుంచి సురక్ష శిబిరం నిర్వహించడం జరుగుతుందన్నారు. మూడు సచివాలయాలు ఒక క్లస్టర్ గా చేసుకుని ఈ కార్యక్రమం నిర్వహించడానికి నిర్దేశించడమైనదని అన్నారు. వారంలో మూడు రోజులు చొప్పున నాలుగు వారాలలో అన్ని సచివాలయంలో జగనన్న సురక్ష పథకం కార్యక్రమం నిర్వహించనున్నామని చెప్పారు. కమీషనర్ ఆర్. శ్రీరాములు నాయుడు మాట్లాడుతూ ఈ పథకం ద్వారా ప్రజలకు అవసరమైన కుల, నివాస, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, కుటుంబ సభ్యుల ధృవీకరణ, జనన మరణాల వివాహ ధ్రువీకరణ పత్రాలు, మ్యుటేషన్ విధానాలు, ఆధార్ కార్డులో మొబైల్ నెంబర్ నిక్షిప్తం, రైతు వ్యవసాయ ఆధారిత పంట హక్కు కార్డులు వంటి ధృవీకరణ పత్రాలు అందజేయనున్నట్లు చెప్పారు. కావున ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి ఇంటికి వచ్చే వాలంటీర్లకు తమకు అవసరమైన ధ్రువీ కరణ లకు సంబం ధించిన సర్టిఫికెట్లు చూపి సహకరించా లన్నారు. ఫ్లోర్ లీడర్ ఎస్ వి వి రాజేష్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మక నిర్వహిస్తున్న జగనన్న సురక్ష పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజలకు ఎంతో ఉపయోగకరమైన ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది మరింతగా కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ లయా యాదవ్, సహాయ కమిషనర్ ప్రసాదరావు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ వీరాంజనేయ 5వ వార్షికోత్సవం

అలరించిన మహిళల భజనా కార్యక్రమం

పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే దంపతులు

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని వీలుపర్తి గ్రామంలో శ్రీ వీరాంజనేయ స్వామి 5వ వార్షికోత్సవ వేడుకలు గ్రామ పెద్దలు,బుధవారం ఘనంగా నిర్వహించారు.గ్రామ పెద్దల ఆహ్వానం మేరకు ఈ వార్షికోత్సవ వేడుకలకు శృంగవరపుకోట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ళ రాంప్రసాద్ దంపతులు ముఖ్య అతిథులుగా పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.అలాగే భక్తులు ఉదయం 6గంటల నుండి అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని దూప,దీప నైవేద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులను చెల్లించుకున్నారు.అనంతరం రాయుడుపేట,వీలుపర్తి భజనా బృందాలు భక్తి జనరంజకంగా,భక్తి,శ్రద్ధలతో భజనలు చేశారు. మధ్యాహ్నం 12గంటలకు ఏర్పాటు చేసిన భారీ అన్నసమారాధనలో వేలాది మంది భక్తులు పాల్గొని స్వామివారి అన్నప్రసాదాలను,స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులయ్యారు. ఈ కార్యక్రమంలో వేపాడ మండల టీడీపీ పార్టీ ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణమూర్తి, కొత్తవలస మండలం టీడీపీ సీనియర్ నాయకులు లాలం అర్జునరావు,మాజీ ఎంపీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షురాలు దాసరి లక్ష్మి, పార్టీ శ్రేణులు గుంటపల్లి దేముడునాయుడు, గొర్రిపాటు రాము బోజంకి మహేశ్వరరావు,వీలువర్తి సర్పంచ్ సేనాపతి లీలా, అప్పారావు,వీలుపర్తి గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు గోకాడ అచ్చెన్నాయుడు (మద్దాలు),వీలుపర్తి మిల్క్ సొసైటీ ప్రెసిడెంట్ గోకాడ నాగభూషణం,మాజీ సర్పంచ్ కొప్పుల అప్పారావు,చిటికిరెడ్డి అవతారం,గోకాడ రవి,ఏడువాక జోగారావు, పచ్చికూర జోగినాయుడు,నాగిరెడ్డి ముత్యాలనాయుడు,రావాడ రాము, నిరుజోగి అమ్మతల్లినాయుడు,నిరుజోగి బంగారు నాయుడు,అక్కిరెడ్డి వెంకటరమణ, నాయకులు,కార్యకర్తలు,గ్రామ పెద్దలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

జిరాయితీ ముకుందపురంలో వివాద స్థలాన్ని పరిశీలించిన ఆర్డీవో

విశాలాంధ్ర-శృంగవరపుకోట : ఎస్.కోట మండలంలోని జిరాయితీ ముకుందపురం గ్రామంలో సర్వే నెంబర్ 4/1లో గల ఎకరా 68 సెంట్ల స్థలంపై కె.జయవిష్ణు అనే వ్యక్తి ఇచ్చిన స్పందన ఫిర్యాదు మేరకు విజయనగరం ఆర్డీవో ఎంవీ సూర్యకళ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ డి.శ్రీనివాసరావు మాట్లాడుతూ 1.68 సెంట్లు ప్రభుత్వ స్థలాన్ని ఒక వ్యక్తి ఆక్రమించినట్టు జయవిష్ణు అనే వ్యక్తి ఫిర్యాదు చేశారని, ఆ మేరకు ఆర్డీవో వచ్చి భూమిని పరిశీలించారని, త్వరలోనే జిల్లా కలెక్టర్ కు నివేదిక సమర్పించనున్నట్టు వివరించారు. ఆర్డీవో వెంట మండల తహశీల్దార్ శ్రీనివాసరావు, సర్వేయర్ వెంకటరావు, సిబ్బంది ఉన్నారు.

బ్యాంకింగ్ పై అవగాహన అవసరం

విశాలాంధ్ర-బెలగాం : బ్యాంకింగ్ పై అవగాహన అవసరమని లీడ్ బ్యాంక్ మేనేజర్ జెవిఎన్ మూర్తి అన్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సూచనల మేరకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఆర్థిక చేరికపై మండల స్థాయి క్విజ్ బుధవారం పార్వతీపురం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఆర్థిక కార్యకలాపాలను తెలుసుకోవాలని, సైబర్ నేరగాళ్లు బ్యాంకు మోసాలకు పాల్పడటం జరుగుతుందని వాటిపై స్పష్టమైన అవగాహన ఉండాలని అన్నారు. చిన్ననాటి నుంచే పొదుపు దృష్టి ఉండాలని సూచించారు. క్విజ్ పోటీల్లో మండలంలోని11 పాఠశాలల జట్లు పాల్గొన్నాయి. పార్వతీపురంలోని కెవిఎం హైస్కూల్ బృందం మొదటి బహుమతిని గెలుచుకుని, ఈ నెల 28వ తేదీన నిర్వహించనున్న జిల్లా స్థాయి క్విజ్‌కు అర్హత సాధించింది. విజేతలకు లీడ్ బ్యాంక్ మేనేజర్ జెవిఎన్ మూర్తి, ఎస్.బి.ఐ చీఫ్ మేనేజర్ రవిశంకర్ ప్రసాద్ సర్టిఫికెట్లను పంపిణీ చేశారు.

విద్యార్థులు పోటీ తత్వాన్ని పెంపొందించుకోవాలి

విశాలాంధ్ర-నెల్లిమర్ల: విద్యార్థులు పోటీ పెంపొందించుకోవాలని ఎంఇఓ ఈవు విజయకుమార్ అన్నారు. నెల్లిమర్ల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఆర్ బి ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన అఖిల భారత స్కూల్ క్విజ్ -2023 మండల స్థాయి పరీక్షా పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు నైపుణ్యతో కూడిన విద్యను అభ్యసించాలని తెలిపారు. అనంతరం ప్రతభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. నెల్లిమర్ల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, మొయిద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సతివాడ మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రథమ, ద్వితీయ, తృతీయస్థానాలలో నిలిచాయి. విజేతలు ఈనెల 28న నిర్వహించనున్న జిల్లా స్థాయి పోటీలకు పాల్గొంటారని చెప్పారు.

క్రీడలతోపాటు విద్యలోనూ యువత రాణించాలి

విశాలాంధ్ర-కురుపాం : క్రీడలతోపాటు విద్యలో కూడా యువత రాణించాలని ఎంపీపీ శెట్టి పద్మావతి అన్నారు.ఆర్.వి. కింగ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి మెగా క్రికెట్ టోర్నీలో గత 20 రోజులుగా 30 క్రికెట్ టీమ్ లు పాల్గొని బుధవారం జరిగినటువంటి ఫైనల్ మ్యాచ్లో విన్నర్ గా నిలిచిన కురుపాం శరత్ టీం 20 వేల రూపాయలు నగదు సీల్డ్ రన్నర్ గా నిలిచిన ఆర్ వి కింగ్స్ టీం కు 10 వేల రూపాయలు నగదు సీల్డ్ ను ఆమె అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత క్రీడల్లో ఏవిధంగా అయితే రాణిస్తున్నారు విద్యలో కూడా బాగా రాణించి ఉన్న స్థాయిలో స్థిరపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆప్షన్ సభ్యులు షేక్ నిషార్, వైసిపి గ్రీవెన్స్ సెల్ జిల్లా అధ్యక్షులు శెట్టి నాగేశ్వరరావు , వైసిపి వాణిజ్య విభాగాల జిల్లా అధ్యక్షులు అందవరపు కోటేశ్వరరావు, మేజర్ పంచాయతీ సర్పంచ్ జి. సుజాత, ఉప సర్పంచ్ షేక్ ఆదిల్, వైసీపీ నాయకులు రాయిపిల్లి శ్రీధర్, ఆర్, శ్రీను, ఎస్ .చంటి టోర్నీ నిర్వాహకులు ఆర్.వి. కింగ్స్ యూత్ పాల్గొన్నారు.

విద్యార్థులూ.. భావితరాలకు బాసటగా నిలవాలి

స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు

విశాలాంధ్ర-వేపాడ : ప్రతి విద్యార్థి ఉన్నతంగా క్రమశిక్షణతో చదివి భావితరాలకు బాసటగా నిలవాలని స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు అన్నారు. బుధవారం మండలంలోని సోంపురంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈసందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, క్రమశిక్షణ, సమయపాలనతో విద్యను అభ్యసించినాడే విద్యార్థులు బంగారు భవితకు బాటలు వేసుకోగలరని తద్వారా భావితరాలకు బాసటగా నిలుస్తారని అందుకు మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పెద్ద పీట వేస్తున్నారని దేశంలో మరేముఖ్యమంత్రి కూడా ఆలోచించని విధముగా, మన ముఖ్యమంత్రివర్యులు ప్రభుత్వ విద్య అందించేందుకు వినూత్నంగా ఆలోచిస్తూ,పిల్లల చదువుకోసం అనేక పథకాలు ప్రవేశపెట్టారన్నారు.అలాగే అంగన్వాడీ పిల్లలు మొదలుకొని, ఉన్నత పాఠశాల పిల్లల వరకు అందరికీ అవి అందిస్తున్నారని అన్నారు. పాఠశాలలో చేరిన నాటి నుండే జగనన్న విద్యా కానుక కిట్లు అందజేస్తున్నారని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మధ్యాహ్న భోజన పథకంలో అందిస్తున్న పోషకాహారాన్ని తిని ఆరోగ్యముగా ఉండాలనేదే ముఖ్యమంత్రి తపనన్నారు. చదువులో పోటీతత్వము అలవాటు చేసుకుని అటు తల్లిదండ్రులకు, ఇటు చదువుతున్న పాఠశాలకు మంచి పేరు తెచ్చే విధముగా ఉండాలని అన్నారు. పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలని ఉపాధ్యాయులకు సూచిస్తూ, వెనుకబడి ఉన్న విద్యార్థులను, ముందంజలో ఉండే విద్యార్థులతో కలిపి టీముగా ఏర్పరిచి, వెనుకబడిన విద్యార్థులకు చదువుపై శ్రద్ధ పెరిగేలా చేయాలని అన్నారు. కార్పొరేట్ పాఠశాలలను తలదన్నే విధముగా, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఎటువంటి ఇబ్బందులకు గురికాకూడదనే సదుద్దేశంతో నాడు-నేడు పథకం ద్వారా అన్నిరకాల వసతులు ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. విద్యార్థులకు చదవడం బాగా నేర్పించాలని, ఎక్కువ సమయం చదువడం సాధన చేయించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ సందర్భముగా విద్యార్థులతో చదివించి వారి సామర్థ్యాన్ని పరీక్షించి, సామర్థ్యం మెరుగునకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, పాటించాల్సిన మెళకువల గురించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేసారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంగరాజు, ఎం.పి.టీ.సి ఆకుల సత్యనారాయణ, అరిగిపాలెం ఎం.పి.టీ.సి తొండవరపు వెంకట రమణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాల్గొన్నారు.

తాడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన టిడిపి నేతలు

విశాలాంధ్ర-గజపతినగరం: గజపతి నగరం మాజీ శాసనసభ్యులు తాది సన్యాసినాయుడు కుటుంబ సభ్యులను తెలుగుదేశం పార్టీ నాయకులు పరామర్శించారు ఇటీవల మృతి చెందడంతో బుధవారం గజపతి నగరంలోని వారి స్వగృహము లో సాలూరు మాజీ శాసనసభ్యులు ఆర్ పి బంజిదేవ్ గజపతినగరం టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ లు కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ సందర్భంగా సన్యాసినాయుడు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు ఈ కార్యక్రమంలో అరుకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు గెద్ద అన్నవరం మెంటాడ మాజీ సర్పంచ్ రాయవల్లి రవిశంకర్ రెడ్డి రాజగోపాల్ టిడిపి నాయకులు లంక సత్యనారాయణ మిత్తిరెడ్డి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు అలవాటు పడితే భవిష్యత్తు నాశనం

విశాలాంధ్ర-నెల్లిమర్ల: మద్యం, మత్తు పదార్థాలకు అలవాటు పడి భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని ఎస్ఐ పి నారాయణ రావు వెల్లడించారు. నెల్లిమర్ల మండలం సతివాడ ఏపీ మోడల్ స్కూల్, జెఎన్ఎం కాలేజీలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాల నడిపడి ప్రాణాలు కోల్పోయి కుటుంబాన్ని అనాథలుగా మార్చుతున్నారని చెప్పారు. నేడు యువత గంజాయి, మద్యానికి అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని చెప్పారు.

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

వల్లంపూడి ఎస్సై కోనేటి రాజేష్.

విశాలాంధ్ర -వేపాడ: యువత మత్తు పదార్థాలకు బానిసలై, చెడు వ్యసనాల బారినపడి ఆరోగ్యాన్ని జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, కావున యువత మత్తు పదార్థాలకు బానిసల వ్వకుండా దూరంగా ఉండాలని వల్లపూడి ఎస్సై కోనేటి రాజేష్ తెలిపారు. మండల కేంద్రం వేపాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో బుధవారం ఎస్సై రాజేష్ డ్రగ్స్ రహిత ఆంధ్ర ప్రదేశ్ బ్యానర్ ను ఏర్పాటు చేశారు.అనంతరం కళాశాల విద్యార్థులతో గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తూ అవగాహన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా వల్లంపూడి ఎస్సై రాజేష్ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిసలై జీవితాన్ని నాశనం చేసుకోకుండా సన్మార్గంలో నడిచి జీవితాన్ని ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ఉన్నత శిఖరాలను అవరోధించాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కిలపర్తి అప్పారావు,కళాశాల లెక్చలర్లు తదితరులు పాల్గొన్నారు.

యువకుడు దారుణ హత్య

విశాలాంధ్ర-కురుపాం : కురుపాం మండలం, జి.శివడ పంచాయతీ, పనసమాను గూడ గ్రామ సమీపంలో ఉన్న కొండపై గుమ్మలక్ష్మీపురం మండలం, దుమ్మంగి పంచాయతీ, బాసంగి గ్రామానికి చెందిన మండంగి భాస్కరరావు(32) ను పెట్రోల్ పోసి హత్యకు గురయ్యారు. నీ ల కంఠ పురం పోలీసులు అందించిన వివరాలు ప్రకారం కురుపాం మండలం, మొండెంఖల్ పంచాయతీ, ఇచ్చాపురం గ్రామానికి చెందిన పాలక బుద్ధేశ్వరరావు అనుమానితుడిగా భావిస్తూ అక్రమ సంబంధం కారణం తో నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు. పూర్తి వివరాలు కోసం పోలీసులు దర్యాప్తు నిర్వహిస్తున్నారు.

యోగా అనేది దివ్య ఔషదం

- ప్రాచీన కళల లో యోగా ఒకటి

- యోగాతో రోగాలన్నీ మటుమాయం

విశాలాంధ్ర, శృంగవరపుకోట : యోగా అనేది దివ్య.ఔషదం, ప్రాచీన కళల్లో యోగా ఒకటని ఎస్.కోట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్. కేశవ రావు అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో బుధవారం కళాశాల విద్యార్థులు యోగ ఆసనాలను వేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ యోగా వలన చక్కటి ఆరోగ్యం సొంతమవుతుందన్నారు. ప్రతి ఒక్కరూ తప్పకుండా యోగాను జీవితంలో భాగంగా ఆచరించాలన్నారు. ప్రతి యేటా తమ కళాశాలలో యోగా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ పీఓ బి.సంధ్యారాణి మాట్లాడుతూ యోగా చేయడం ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మస్థైర్యం, మనోవికాసం అభివృద్ధి చెందుతున్నారు. పతంజలి మహర్షి మానవులకు ఇచ్చిన దివ్యౌషధమే "యోగ" అన్నారు. ఎటువంటి ఖర్చు లేకుండా ఇంటి వద్దనే యోగాను ఆచరించవచ్చు అన్నారు. ప్రపంచంలోని మానవులు అందరూ ఆరోగ్యంగా ఉండాలంటే తప్పనిసరిగా యోగాని ఆచరించాలి అన్నారు. మానవ శరీరంలో ప్రతి భాగాన్ని యోగా ద్వారా దృఢంగా మార్చుకోవచ్చు అని పేర్కొన్నారు. భారతదేశ ప్రాచీన కలలలో "యోగాసనాలు" కూడా ఒకటన్నారు. నేడు అంతర్జాతీయంగా అన్ని దేశాలలో యోగా దినోత్సవాలను జరుపుకోవడం ఎంతో శుభపరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, పీఓ వలీఖాన్, వైస్ ప్రిన్సిపల్ ఎం .రమేష్ కుమార్, వాసుదేవ రావు, డాక్టర్ రవీంద్రనాథ్, భాస్కర్, శ్రీలక్ష్మి, ఈరన్న, సీహెచ్. శ్రీనివాస రావు, విద్యార్థులు పాల్గొన్నారు. ...

యోగా అండ్ మెడిటేషన్ వ్యవస్థాపకుడు రామకృష్ణకు సన్మానం

శృంగవరపుకోట : అరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మహిళల డిగ్రీ కళాశాలల సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన యోగా దినోత్సవ వేడుకల్లో స్థానిక సెంటర్ ఫర్ యోగా అండ్ మెడిటేషన్ (సిమ్) వ్యవస్థాపకుడు బి.రామకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. దైనందిన జీవనంలో యోగా ఆవశ్యకతను వివరించి ముఖ్యమైన ఆసనాలను అధ్యాపకులు, విద్యార్థులచే సాధన చేయించారు. అనంతరం రామకృష్ణను కళాశాలల ప్రిన్సిపాల్స్ డాక్టర్ కె.భరత్ కుమార్ నాయక్, సి.హెచ్.రామకృష్ణ ఘనంగా సత్కరించారు. వైస్ ప్రిన్సిపాల్ కె.పద్మలత, ఐ.కె.సి.కోఆర్డినేటర్ డాక్టర్ పి.కొండ బాబు, యన్.యస్.యస్.ప్రోగ్రాం అధికారులు పి.నాగబాబు, వై.విజయలక్ష్మి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతులకు వరి విత్తనాల పంపిణీ

విశాలాంధ్ర - వేపాడ : - మండలంలోని సోంపురం గ్రామ సచివాలయ పరిధిలోని రైతు భరోసా కేంద్రంలో రైతులకు వరి విత్తనాలు పంపిణీ చేశారు. బుధవారం స్థానిక సర్పంచ్ మురిపిండి గంగరాజు ఎంపీటీసీ ఆకుల సత్యనారాయణ చేతుల మీదగా వరి విత్తనాలు పంపిణీ చేయగా గ్రామ వ్యవసాయ శాఖ అసిస్టెంట్ వేతనాలు కావలసిన రైతుల పేర్లను నమోదు చేయించారు. అలాగే రైతు భరోసా కేంద్రంలో ప్రస్తుతం స్వర్ణ, శాంభ మసూర్, తదితర విత్తనాలు సిద్ధంగా ఉన్నాయని కావలసిన రైతులు తమ ఆధార్ కార్డులతో రైతు భరోసా కేంద్రంలో పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అరిగి పాలెం ఎంపీటీసీ టి వి రమణ, గ్రామ పెద్దలు పడాల రమణ, కోటం శెట్టి గణపతి, మహిళా రైతులు తదితరులు పాల్గొన్నారు.

24న రెండు ఆటోలకు ఆక్షన్

విశాలాంధ్ర-సీతంపేట: పోలీస్ స్టేషన్లో ఇదివరకు సారా కేసులలో పట్టుబడిన రెండు ఆటో లను 24న సీతంపేట పోలీస్ స్టేషన్ లో ఆక్షన్ నిర్వహించబడును అని సబ్ ఇన్స్పెక్టర్ నీలకంటారావు తెలిపారు. కావున ఆక్షన్ పై ఆసక్తి ఉన్నవారు ఉదయం 10 గంటలకు సీతంపేట పోలీస్ స్టేషన్ లో ఆక్షన్ కు హాజరు కాగలరని పత్రిక ప్రకటన ద్వారా తెలియజేయడం జరిగిందని తెలిపారు.

విద్యుత్ చార్జీలు పెంపుపై బొబ్బిలిలో ప్రజా సర్వే చేసిన సీపీఎం నాయకులు

విశాలాంధ్ర-బొబ్బిలి: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ చార్జీలు పెంపు దుర్మార్గమని సీపీఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ అన్నారు. పట్టణంలోని రెడ్డికవీధిలో బుధవారం విద్యుత్ చార్జీలు పెంపుపై ప్రజా సర్వే చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ హయాంలో చంద్రబాబు విద్యుత్ విద్యుత్ చార్జీలు పెంచితే విద్యుత్ చార్జీలు పెంపునకు వ్యతిరేకంగా ఉమ్మడి రాష్ట్రంలో వామపక్షాలతో కలిసి సీఎం జగన్మోహన్ రెడ్డి తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పోరాటం చేస్తే నేడు సీఎం జగన్ విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై భారాలు వేయడం దుర్మార్గమన్నారు. వైసీపీ అధికారంలోకి వస్తే ఎటువంటి భారాలు వేయమని చెప్పి ఓట్లు వేపించుకుని నేడు అన్ని రకాల ధరలు, చార్జీలు పెంచడం ప్రజలను మోసం చేయడమేనన్నారు. ప్రజల కళ్లు కప్పి దొడ్డిదారిన సర్దుబాటు చార్జీలు పేరుతో ప్రజలపై భారాలు వేయడం దుర్మార్గమన్నారు. విద్యుత్ స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేస్తే విద్యుత్ వినియోగదారులకు తీవ్ర నష్టమన్నారు. విద్యుత్ చార్జీలు తగ్గించాలని, స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయవద్దని కోరుతూ ఈనెల 31న విద్యుత్ శాఖ డివిజనల్ కార్యాలయం వద్ద జరగనున్న ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. విద్యుత్ చార్జీలు ఒకేసారి ఎక్కువ మొత్తంలో పెంచడంతో కట్టలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వినియోగదారులు సీపీఎం నేతలు వద్ద వాపోయారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వి.లక్ష్మీ, పి.శంకరరావు, బొబ్బిలి, రామభద్రపురం మండల కార్యదర్శులు ఎస్.గోపాలం, వి.శ్రీనివాసరావు, మండల నాయకులు ఎ. సురేష్, ఎస్.ఎఫ్.ఐ మండల కమిటీ సభ్యులు మణి, మహిళలు పాల్గొన్నారు.

జూలై 1 నుండి జగనన్న సురక్ష శిబిరాలు

విశాలాంధ్ర,పార్వతీపురం : జగనన్న సురక్ష శిబిరాలు జూలై ఒకటి నుండి మండల స్థాయిలో నిర్వహించాలని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పూనం మాలకొండయ్య అన్నారు. జగనన్నకుచెబుదాం, జగనన్న సురక్ష కార్యక్రమాలపై బుధవారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ మండల స్థాయిలో శిబిరాలు నిర్వహించాలని, ధృవపత్రాలుజారీ ప్రధాన అంశంగా చేపట్టడం జరుగుతోందన్నారు. శిబిరాల్లో ప్రజలనుండి అర్జీలు స్వీకరించుటకు జగనన్నకు చెబుదాం కార్యక్రమం కౌంటర్లు ఏర్పాటు చేయాలని కోరారు. గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో శిబిరాల వివరాల షెడ్యూలు ముందుగా తెలియజేయాలని ఆమె సూచించారు. జూన్ 24 నుండి వాలంటీర్లు ఇంటింటికీ వెళ్లి వివరాలు తెలియజేస్తారని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు, జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకట రావు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామచంద్రరావు, మునిసిపల్ కమీషనర్లు తదితరులు పాల్గొన్నారు.

10వతరగతిలోప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు పురస్కారం

విశాలాంధ్ర-వంగర : టెన్త్ క్లాస్ లో అధికమా ర్కులుసాధించిన, వంగర జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల విద్యా ర్థులులకు జగనన్న ఆణిముత్యాలు కార్య క్రమంలో ముగ్గురు విద్యార్థులకు నగదును అందజేశారు. బుధవారం నాడు స్థానిక హైస్కూల్లో కొప్పర ఇందుకు ప్రథమ స్థానంసంపాదించటం తో ఆమెకు రూ. 3000 లు, ద్వితీయ స్థానంలో నిలిచిన ఎస్.మనికి రూ 2000 లు,తృతీయ స్థానం సాధించిన దత్తి రమ్యకు రూ.1000 నగదును ఎంపీపీ సురేష్ ము,మండల విద్యాశాఖాధి కారి దుర్గారావు, వంగర హైస్కూల్ హెడ్మాస్టర్ ఎం.రమణమ్మలు అందజేశారు. అంతేకాకుండా వారి తల్లి తండ్రులను దుశ్శాలువలతో సన్మానించారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపీపీ సురేష్ ముఖర్జీ మాట్లాడుతూ పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు జగన్ సర్కార్, ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుకుని 23లో టెన్త్, ఇంటర్ పబ్లిక్ పరీక్షల్లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు 'జగనన్న ఆణిముత్యాలు' పేరుతో ప్రభుత్వం సత్కరిస్తుందన్నారు. రాష్ట్రంలో ప్రతీ నియోజకవర్గస్థాయిలో విద్యార్థులను, వారి తల్లి తండ్రులను సత్కరిస్తున్న న్నారన్నారు. టెన్త్,ఇంటర్మీడియెట్ లో టాపర్లుగా నిలిచిన విద్యార్థులకు అన్ని స్కూళ్ళలో విద్యార్థులకు ఆణిముత్యాలు అవార్డుల్ని ప్రదానం చేస్తున్నారన్నారు. వీరితో పాటు రాష్ట్రంలో చేపడుతున్న విద్యాసంస్కరణల వల్లే వీళ్లంతా ప్రభుత్వ స్కూళ్లలో చదువుకుని టాపర్లుగా నిలిచినట్లు ఆయన తెలిపారు.పేదరికం వల్ల విద్యార్థులు చదువులకు దూరం కాకూడదని ప్రభుత్వం నిర్ణయించడం వల్లే స్కూళ్ల రూపురేఖలు మారుస్తున్నట్లు అయన తెలిపారు. మధ్యాహ్న భోజనం కూడా జగనన్న గోరుముద్దగా మార్చి అందిస్తున్నట్లు తెలిపారు. బడులు తెరిచే సమయానికి జగనన్న విద్యాకాన?గోరుముద్దగా మార్చి అందిస్తున్నట్లు తెలిపారు. బడులు తెరిచే సమయానికి జగనన్న విద్యాకానుక ఇచ్చారన్నారు. అలాగే నాలుగేళ్లుగా ప్రభుత్వ బడుల్లో ఇంగ్లీష్ మీడియం, సీబీఎస్ఈ సిలబస్అందుబాటులోకి తెచ్చామన్నారు. తొలిసారిగా ద్విభాషా పాఠ్యపుస్తకాలు కూడా అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. అలాగే బైజూస్ కంటెంట్ తో కూడిన ట్యాబ్స్ కూడా విద్యార్థులకు ఇస్తున్నట్లు వెల్లడించారు.పాఠశాలలకు సబ్జెక్ట్ టీచర్లను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. ఆరో తరగతి నుంచి డిజిటల్ బోధన చేపడుతున్నట్లు వెల్లడించారు.